శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



# జనసేన చొరవతో క్షేమంగా స్వదేశానికి చేరిన 60 మంది భారతీయులు

- గల్ఫ్‌దేశాల్లోయుద్ధ వాతావరణంలో దినదినగండంగా బతికిన నెల్లూరీయులు
- రాష్ట్ర టిడ్కోచైర్మన్ వేములపాటికి ధన్యవాదాలు తెలిపిన బాధితులు
- ఆజన్మాంతం ఉపముఖ్యమంత్రి పవన్‌కి రుణపడిఉంటామని వెల్లడి





**నెల్లూరు, మార్చి 13, ప్రభాతవార్త–విద్య :** గల్ఫ్ దేశాల్లో ని యుద్ధ వాతావరణంలో చిక్కుకుని స్వదేశానికి చేరుకునే దారి తెలియక, తినడానికి సరైన తిండిలేన దినదిన గండంగా బ్రతికిన ఉభయ తెలుగురాష్ట్రాలకు చెందిన 60మంది భారతీయులను జనసేన పార్టీ చోరవతో క్షేమంగా స్వదేశానికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం యుద్ధ వాతావరణం నుండి నెల్లూరుకు క్షేమంగా వచ్చిన బాధితులునగరంలోని స్థానిక గోమతి నగర్‌లోని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితులు మాజీ సర్వోదయ కళాశాల ప్రిన్సిపాల్, అబైండింగ్ హోప్ చర్చ్ నిర్వాహకులు టైటిల్ నిర్మల్ కుమార్ మాట్లాడుతు మానవత్వమే ప్రధానమని ఈ సంఘటనతో మరోమారు తెలిసిందన్నారు. ఓ క్రిస్టియన్‌ని అయిన తనను కాపాడేందకు ఓ హిందువు ముందుకు రావటం స్పూర్తిదాయకమన్నారు. మనుష్యుల మద్య ప్రేమలు ఉండాలేకానీ కులాలు, మతాలు కాదని తమ పరిస్థితిలో అర్థమైందన్నారు. తాము ఇరుక్కుపోయిన కొద్ది దూరంలోనే బాంబుల వర్షం పడి వందల మంది చనిపోయారని, తాముకూడా బతికి దేశానికి వస్తామనుకోలని ఆవేదనవ్యక్తంచేశారు. ఇలాంటి క్లిష్ట పరిస్తుతుల్లో జనసేన పార్టీని జాతీయ మీడియా ప్రతినిధి, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ ని ఆశ్రయించటం జరిగిందన్నారు తాము సజీవంగా దేశానికి రావటానికి కృషిచేసిన టిడ్కో చైర్మన్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, జనసే పార్టీ అధినేత ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లని ఆజన్మాంతం రుణపడి ఉంటామని పేర్కొన్నారు. అనంతరం బాధితులను స్వదేశానికి తీసుకురావటంలో కీలకంగా వ్యవహరించిన రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ మాట్లాడుతు తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ప్రపంచమంత కుటంబాన్ని తమకు అందించారన్నారు. ఆ కుటుంబ బలంతోనే 60మంది భారతీయులను క్షేమంగా తీసుకురాగలిగామని తెపారు. స్వదేశానికి వచ్చిన వారిలో తెలంగాణాకు చెందిన 30మంది, ఆంద్రాలకు చెందిన 30మంది ఉన్నారన్నారు. రెండు తెలుగురాష్ట్రాలకు చెందిన వారు అక్కడ ఇరుక్కుపోయారన్న సమాచారం రావటంతో వెంటనే తాను పార్టీ నెట్‌వర్క్‌ని వినియోగించి అందరికి తెలియజేయటం జరిగిందన్నారు. అలాగే జిల్లాలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ బీదా రవించంద్ర, ముఖ్యమంత్రి, ఉపముఖ్యంత్రి కార్యాలయాలకు సమాచారం అందించటం జరిగిందన్నారు. అలాగే అక్కడే ఉన్న జనసైనికులు దాసరి చంద్రశేఖర్, మంజుల, దుయ్‌లకు సమాచారం ఇచ్చి బెహరిన్ జనసేన అధ్యక్షులు శ్రీనివాస్, ఏపిఎన్‌ఆర్‌టిఎస్ టీంలను అక్కడికి పంపించటం జరిగిందన్నారు. వారు సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు బాటసగా నిలిచి గంట గంటకు సమాచారం మాకు అందిస్తూ ఎనలేని కృషిచేశారన్నారు. అక్కడే ఉంటూ బాధితులకు ధైర్యం చెబుతూ స్వదేశానికి చేరేలా చేశారన్నారు. ఇందుకోసం కృషిచేసిన అందరిని వేమలపాటి ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఈ సంఘటనతో జనసేనన పార్టీ బలం ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిందని మరో మారు అర్థమైందని తెలిపారు. రానున్న రోజుల్లో ఇటువంటి కార్యక్రమాలను మరిన్ని చేపట్టి ఆపదలో ఉన్నవారిని కాపాడేందుకు కృషిచేస్తామని, స్పష్టంచేశారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ కోర్‌కమిటి సభ్యులు నూనెమల్లిఖార్జునయాదవ్, జిల్లా ప్రదాన కార్యదర్శి గును కుల కిషోర్, నాయకులు చిట్టమూరు ప్రవీణ్‌రెడ్డి, నారాయన, హరీష్, డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, మార్చి 13, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం సాయంత్రానికి 934 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 63.242 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్‌ఎఫ్‌సికి 200, ఎన్‌ఎఫ్‌సికి 700, పెన్నా డెల్టా 500 క్యూసెక్కు ల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 98.504 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ నిధులు

- జిల్లాలో రూ.110.97 కోట్లు జమ
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల






**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 13, ప్రభాతవార్త** పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ పథకాల ద్వారా నెల్లూరు జిల్లాలో 1,95,866 మంది రైతుల ఖాతాల్లో రూ. 110.97 కోట్లు ప్రభుత్వం జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. శుక్రవారం నెల్లూరు రూరల్ మండలం పొట్టెపాలెం గ్రామంలో నిర్వహించిన పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పీఎం కిసాన్ 22వ విడత కింద 1,63,125 మంది రైతులకు రూ.32.63 కోట్లు, అలాగే అన్నదాత సుఖీభవ మూడో విడత కింద 1,95,866 మంది రైతులకు రూ.78.35 కోట్లు విడుదల అవుతున్నట్లు చెప్పారు. ఈ రెండు పథకాల ద్వారా మొత్తం రూ.110.97 కోట్లు రైతుల ఖాతాల్లో జమ అవుతున్నట్లు వివరించారు. రైతుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ పథకం రైతులకు ఆర్థిక భరోసాను కల్పిస్తోందన్నారు. రైతులకు అవసరమైన సమయంలో నిధులు అందించడం ఎంతో ముఖ్యమని, ప్రస్తుతం పంట కోతల సమయంలో ఈ డబ్బులు రైతులకు ఉపయోగపడతాయని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ఈ ఏడాది రైతులు ఎంత ధాన్యం అందించినా ప్రభుత్వం మొత్తం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందని, ఈ మేరకు గౌరవ ముఖ్యమంత్రి భరోసా ఇచ్చినట్లు తెలిపారు. జిల్లాలోని సోమశిల, కండలేరు జలాశయాల్లో సుమారు 113 టీఎంసీల నీరు సమృద్ధిగా నిల్వ ఉన్నట్లు చెప్పారు. రాబోయే కాలంలో వర్షాలు తక్కువగా వచ్చినా కూడా రైతులకు ఇబ్బందులు కలగకుండా ముందుగానే నీటిని నిల్వ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం సోమశిల, కండలేరు జలాశ యాలు, సాగునీటి ప్రాజెక్టులు, చెరువుల మరమ్మ తులు చేపట్టడంతో రైతాంగానికి మేలు జరుగుతుం దని వివరించారు. జిల్లాలో సుమారు 2,500 ఎకరాల్లో మైక్రో ఇరిగేషన్ ద్వారా పంటల సాగును ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. అలాగే ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేస్తూ రైతులకు ప్రయోజనం కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఐదు సెంట్ల పొలంలో ఫామ్ పాండ్ ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని, ఉద్యానవన పంటల సాగుకు మొక్కలను కూడా నరేగా ద్వారా అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

**ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ**

వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని అన్నారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తోందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగంపై ప్రత్యేక అధ్యయనం కోసం ఒక ప్రత్యేక పాఠశాలను ఏర్పా టు చేయాలని సీఎం ఆలోచిస్తున్నట్లు తెలిపారు. నెల్లూరు జిల్లాలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా "ఛాంపియన్ ఫార్మర్" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇది రైతు పక్షపాత ప్రభుత్వం అని, ప్రతి విషయంలోనూ రైతులకు మేలు కలిగేలా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

❖ అనంతరం పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ పథకాల మెగా చెక్కులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# నేడు జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశం



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 13, ప్రభాతవార్త** జిల్లా పరిషతు చెందిన ఏడు స్టాండింగ్ కమిటీల సమావేశాలు 14న జరగనున్నాయి. ఇందులో భాగంగా ప్రణాళిక, ఆర్థిక విషయాల పనుల విషయాల గ్రామీణ అభివృద్ధి విషయాల వ్యవసాయ విషయాల, విద్య, వైద్య ఆరోగ్య విషయాల స్త్రీ శిశు సంక్షేమ విషయాల, సాంఘిక సంక్షేమ విషయాల స్థాయి సంఘాల సమావేశాలు జరుగనున్నాయి. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ ఆధ్వర్యంలో ఆయా స్థాయి సంఘాల చైర్మన్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఆ స్థాయి సంఘాలకు చెందిన సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు తమ శాఖలకు చెందిన పూర్తి సమాచారంతో హాజరుకావాలని జెడ్పీ సీఈవో శ్రీధర్ రెడ్డి ఒక ప్రకటనలో సూచించారు.

# అందరికీ గ్యాస్ సిలిండర్లు అందేలా చర్యలు

- గ్యాస్ కొరత ఉందని వస్తున్న వదంతులను ప్రజలు నమ్మవద్దు
- జాయింట్ కలెక్టర్ ఎం వెంకటేశ్వర్లు



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 13, ప్రభాతవార్త** గ్యాస్ కొరత ఉందని వస్తున్న వదంతులను ప్రజలు నమ్మవద్దని, జిల్లాలో గృహ వినియోగానికి అవసరమైన గ్యాస్ నిల్వలు సరిపడ ఉన్నాయని జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం లో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి లీలారాణితో కలిసి గ్యాస్ సరఫరా సంస్థల ప్రతినిధులు, అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గ్యాస్ సరఫరా వ్యవస్థను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ప్రజలకు అవసరమైనంత ఎల్పిజి సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని, సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండదని స్పష్టం చేశారు. ప్రతి గ్యాస్ ఏజెన్సీ వద్ద ఒక విఆర్ఓను, ఒక కానిస్టేబుల్‌ను నియమించి గ్యాస్ డెలివరీని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. డీలర్లు కూడా ప్రతిరోజు స్టాక్ వివరాలు, బుకింగ్ స్టేటస్, డెలివరీ స్టేటస్ మొదలైన వివరాలను ప్రభుత్వానికి అందించాలని సూచించారు. జిల్లా స్థాయిలో గ్యాస్ సిలిండర్ల అక్రమ రవాణా అరికట్టేందుకు, ప్రజలకు పారదర్శకంగా గ్యాస్ సిలిండర్లను అందేలా నిరంతర పర్యవేక్షణకు డివిజన్ స్థాయిలో ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేసినట్లు చేసి వివరించారు. జిల్లాలో గ్యాస్ కొరతపై ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోకూడదని, వదంతులను ప్రజలు నమ్మవద్దని జాయింట్ కలెక్టర్ సూచించారు. ప్రతి వినియోగదారునికి అవసరమైన గ్యాస్ సిలిండర్లు సమయానికి అందేలా ఆయిల్ కంపెనీలు, డిస్ట్రిబ్యూటర్లు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్ వంటి చర్యలు కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సంబంధిత గ్యాస్ ఏజెన్సీలు లేదా అధికారులకు తెలియజేయాలని సూచించారు. జిల్లాలో గ్యాస్ సరఫరా పూర్తిగా సాధారణంగా కొనసాగుతోందని, అందరికీ గ్యాస్ సిలిండర్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో హెచ్‌పి, భారత్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ల గ్యాస్ ఏజెన్సీల డీలర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నెల్లూరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో పీజీ వైద్యురాలు తేజస్విని ఆత్మహత్యా యత్నం

- ఎమర్జెన్సీ వార్డులో కోలుకుంటున్న తేజస్విని
- ప్రేమ విఫలం కావడమే ఆత్మహత్యకు కారణం
- మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి వెల్లడి



**నెల్లూరు, మార్చి 13, ప్రభాతవార్త** నెల్లూరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ గైనకాలజీ విభాగంలో పీజీ రెండవ సంవత్సరం చదువుతున్న డాక్టర్ తేజస్విని శుక్రవారం ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. దీంతో వైద్యురాలు అపస్మారక స్థితిలోకి వెళ్ళగా, వెంటనే వైద్య సిబ్బంది ఎమర్జెన్సీ వార్డుకు తరలించి చికిత్స ప్రారంభించడంతో కోలుకుంటోంది. ఈ సంఘటన ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకెళ్లితే గుంటూరుకు చెందిన డాక్టర్ తేజస్విని (24) ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ గైనకాలజీ విభాగంలో, పీజీ రెండవ సంవత్సరం చదువుతోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం ఉన్నట్టుండి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడింది. ఆసుపత్రిలోనే ఆమె కూలిపోయింది. దీంతో అక్కడే ఉన్న వైద్య సిబ్బంది ఆమెను ఎమర్జెన్సీ వార్డుకు తరలించి వైద్య చికిత్సలు అందించడంతో కోలుకుంటుంది. గురువారం తేజస్విని మూడీగా ఉండడంతో ఆమెను సైక్రియాటిక్ విభాగానికి పంపించి చికిత్సలు అందించారు. తేజస్విని పరిస్థితి చూసి ఊరికి వెళ్లాలని వైద్యులు సలహా ఇచ్చారు. అయి తే సదరు డాక్టర్ ఊరికి పోకపోగా ఆత్మహత్యా యత్నానికి పాల్పడడం చర్చనీయాంశంగా మారింది.

- సూసైడ్ నోటు వ్రాసి ఆత్మహత్యాయత్నం
- వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి

శుక్రవారం ఆత్మహత్య చేసుకునే తరుణంలో డాక్టర్ తేజస్విని సూసైడ్ నోటు వ్రాసింది. నా చావుకు ఎవరూ కారణం కాదని అందులో పేర్కొంది. నా మానసిక పరిస్థితి బాగాలేదని బతకలేక వెళ్ళిపోతున్నానని వ్రాసింది. తల్లిదండ్రులకు క్షమాపణ చెప్తున్నట్టు పేర్కొంది. అలాగే గైనకాలజీ హెచ్‌ఓడి డాక్టర్ గీతా లక్ష్మితో పాటు, పృథ్వికి సారీ చెబుతున్నట్టు రాసింది. ఈ సందర్భంగా ఏసీ సుబ్బారెడ్డి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి మాట్లాడుతూ డాక్టర్ తేజస్విని, పృథ్వి అనే అతన్ని ప్రేమించినట్టు తెలుస్తుందన్నారు. ఇంట్లో పెళ్లి సంబంధాలు చూస్తుండడంతో, ఇక తాను ప్రేమించిన పృథ్వి దక్కడన్న ఉద్దేశంతో ఈ ఆత్మహత్యకు పాల్పడినట్టు ఉందని తెలియజేశారు. ఈ ఆత్మహత్యాయత్నానికి సంబంధించి తల్లిదండ్రులకు కూడా సమాచారం ఇచ్చినట్టు చెప్పారు. ఇదిలా ఉంటే డాక్టర్ తేజస్విని ప్రేమించిన పృద్వి లాయర్ చదువు పూర్తి చేసినట్టు తెలిసింది. పృద్వి కూడా జిజిహెచ్‌లో బాధితురాలు తేజస్వినిని కలిసి ఓదార్చినట్టు తెలిసింది.

# నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ

మునిసిపల్ విభాగం అద్యక్షురాలుగా షకిలా బేగం



**బుచ్చి, మార్చి 13, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ విభాగం అద్యక్షులుగా ఉన్న ఇప్ప గుంట విజయబాస్కర్‌రెడ్డిని తొలగించారు. బుచ్చిరెడ్డిపాళెం 7 వవార్డు కౌన్సిలర్ షేక్ షకిలాబేగంను నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మున్సిఫల్ విభాగం అద్యక్షురాలుగా జిల్లా వైసిపి అద్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రకటించారు. విషయం తెలుసుకొని పలువురు అభిమానులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# రైతన్నలకు ఉగాది కానుకగా పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవ

- ఇందుకూరుపేట దేవీస్ పేటలో విన్నూత్నంగా పంట పొలాలలో పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవ కార్యక్రమ నిర్వహణ
- కోవూరు నియోజకవర్గ రైతుల ఖాతాల్లోకి రూ.9.3 కోట్లు 3వ విడత పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధులు
- కోవూరు నియోజకవర్గంలో 16 వేల 938 రైతులకు 3 విడతలుగా మొత్తం 31 కోట్ల 32 లక్షల రూపాయలు లబ్ధి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**ఇందుకూరుపేట, మార్చి 13, ప్రభాతవార్త** రైతు సంక్షేమమే రాష్ట్ర సంక్షేమమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. పీఎం కిసాన్– అన్నదాత సుఖీభవ 3వ విడత నిధుల విడుదల సందర్భంగా ఇందుకూరుపేట మండలం దేవీస్ పేట మండలంలో ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొన్న ఆమెకు స్థానిక రైతులు ఘన స్వాగతం పలికారు. వరి కంకులు, టెంకాయ మాలలతో ఘన సన్మానం చేసి తమ అభిమానం చాటుకున్నారు. పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం నిధుల విడుదల సందర్భంగా రైతులతో కలిసి ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రసంగాలను వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ, మహిళా రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ వారు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను పరిశీలించి సాగులో కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 46 లక్ష మంది రైతుల ఖాతాల్లో 2 వేల 675 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా 16 వేల 938 మంది రైతులకు 9 కోట్ల 30 కోట్ల పెట్టుబడి సాయం అందిస్తున్నామన్నాఉ. గత రెండేళ్ల కూటమి పాలనలో 3 విడతలుగా మొత్తం 31 కోట్ల 32 లక్షల రూపాయలు లబ్ది చేకూరిందని ఆమె వెల్లడించారు. కోవూరు నియోజకవర్గంలో రైతుల కోసం 41 ధాన్య కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి క్వింటాకు రూ.2,389 మద్దతు ధర కల్పిస్తున్నట్లు పేర్కాన్నరు. నెల్లూరు కోనసీమగా పేరుగాంచిన ఇందుకూరుపేట మండలంలో 800 ఎకరాల్లో అరటి, 1400 ఎకరాల్లో కొబ్బరి సాగు అవుతోంది. అరటికి హెక్టారుకు 42 వేలు కొబ్బరికి 53 వేల సబ్సిడీ అందిస్తున్నామని పేర్కొన్నారు. ఆకు కూరలు, కూరగాయాల సాగుకు హెక్టారుకు 24 వేలు, కోకో సాగుకు 30 వేల రాయితీతో పాటు, ఆయిల్ ఫామ్ రైతులకు ఉచిత మొక్కలు అందచేయడంతో నాలుగేళ్ల పాటు ఏటా 10 వేల 500 పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు ఆమె వివరించారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా50 శాతం సబ్సిడీతో స్ప్రేయర్లు, పవర్ టిల్లర్లు అందిస్తూనే.. మినీ ట్రాక్టర్ల కొనుగోలుపై సామాన్య రైతులకు 1 లక్షా 96 లక్షలు, ఎస్సీ మహిళా రైతులకు ఏకంగా 2 లక్షల 40 వేల భారీ సబ్సిడీని ప్రభుత్వం అందజేస్తోందని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ల్యాండ్ యాక్ట్ రద్దు చేసి ప్రభుత్వ రాజముద్రతో రైతులకు పాస్ పుస్తకాల అనడిచేసిన విషయాన్ని ఆమె సందర్భంగా గుర్తు చేశారు. గత రబీ సీజన్ లో ధాన్య సేకరణ సందర్భంగా 48 గంటలలో రైతుల ఖాతాలలో డబ్బులు జమ అయిన విషయాన్ని గుర్తు చేస్తూ నేడు సైతం అధికారులు, మిల్లర్లు అదే స్పూర్తితో పని చేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారని, రైతు బాగుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్న ఏకైక లక్ష్యంగా సీఎం చంద్బాబునాయుడు జన రంజక పాలన అందిస్తున్నారని ఆమె కొనియాడారు. ఈ సందర్భంగా రైతులకు భూసార పరీక్ష పత్రాలను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యవసాయాధికారిణి అనిత, కోవూరు, బుచ్చి, కొడవలూరు మండలాల వ్యవసాయాధికారులు శ్రీహరి, విజయలక్ష్మి, రజని, హార్టికల్చర్ అధికారి ప్రసన్నకు మారిలతో పాటు పెద్ద సంఖ్యలో రైతులు తెలుగుదేశం, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సోలార్ విద్యుత్ వినియోగం పెరిగితే గ్రామానికి రూ.కోటి అభివృద్ధి నిధులు

**– గ్రామాభివృద్ధికి సోలార్ వినియోగం పెంచాలి – ట్రాన్స్‌కో ఎస్ఈ రాఘవేంద్రం**




**కోవూరు, మార్చి 13 ప్రభాతవార్త :** జిల్లాలో మోడల్ సోలార్ గ్రామాల్లో కోవూరు మండలం లేగుంటపాడు గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని, గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే సోలార్ వినియోగం పెంచాలని ట్రాన్స్‌కో ఎస్ఈ రాఘవేంద్రం తెలిపారు. కరెంటోళ్ల జనబాట కార్యక్రమంలో భాగంగా లేగుంటపాడు గ్రామంలో శుక్రవారం విద్యుత్ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలో ఎక్కువ మంది ప్రజలు సోలార్ విద్యుత్‌ను ఏర్పాటు చేసుకుని వినియోగిస్తే గ్రామాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నెడ్‌క్యాప్ ద్వారా రూ. కోటి నిధులు మంజూరు చేస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సోలార్‌ను ఏర్పాటు చేసుకుని గ్రామాభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేసుకుంటే బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తున్నాయని, అదేవిధంగా ప్రభుత్వం అందించే సబ్సిడీ కూడా లబ్దిదారుల ఖాతాలో నమోదువుతుందన్నారు. గరిష్టంగా 3 కిలో వాట్ సోలార్‌కు 78 వేలు సబ్సిడీ, రెండు కిలో వాట్‌లకు 60 వేలు, ఒక కిలోకు 30 30 వేలు సబ్సిడీ నిధులు లబ్దిదారుల ఖాతాలో జమ అవుతాయన్నారు. గ్రామ సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి సోలార్ గురించి వారిలో అవగాహన పెంచాలన్నారు. అనంతరం లేగుంటపాడు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి విద్యుత్ అధికారులు సోలార్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కరెంటోళ్ల జనబాటలో వచ్చిన సమస్యలను నిశితంగా పరిశీలించి వాటిని సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ట్రాన్స్‌కో ఈఈ రమేష్ చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మధుసూదన్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ ప్రదీప్, గ్రామ సర్పంచ్ వేణుగోపాల్‌రెడ్డి, కార్యదర్శి సలీమ్, గ్రామస్తులు, రైతులు ఉన్నారు.

## జనసేన సభ్యత్వ సమోదుకు విశేష స్పందన

**– లారీ రవాణా రంగాల కార్మికులకు అండగా రూ. 5 లక్షలు బీమా**



**కోవూరు, మార్చి 13 ప్రభాతవార్త :** జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లాలో ఉత్సాహంగా కొనసాగుతుంద ని నెల్లూరు జిల్లా లారీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పీఎల్. నారాయణ తెలిపారు. ఈ మేరకు కోవూరు మండలం పడుగుపాడులోని లారీ యార్డ్‌లో శుక్రవారం జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా జనసేన జనరల్ సెక్రటరీ ఆధ్వర్యంలో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహంగా సాగుతుందన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ రూ. 5 లక్షలు ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. ప్రధానంగా కష్టజీవులైన లారీ ట్రాన్స్‌పోర్ట్ రంగంలోని వర్కర్లకు, ఓనర్ కమ్ డ్రైవర్లకు ఈ బీమా ఎంతో మేలు చేస్తుందన్నారు. తమ సొంత కుటుంబం లాంటి రవాణా రంగంపై ప్రత్యేక దృష్టి సారించి ఇక్కడ పనిచేసే ప్రతి కార్మికుడికి సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ఈ సభ్యత్వ నమోదును వేగవంతం చేస్తున్నామన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెల 17వ తేది వరకు కొనసాగుతుందన్నారు. ప్రతి గడపకు జనసేన భరోసాను చేరుస్తామని జనసేన నాయకులు పి. సాయిరామ్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండస్వామి నాయుడు, శివ, మురళి, రాజేష్, ఖదిర్, షఫీ, ఆదిపరెడ్డి, సురేంద్ర, తదితరులు ఉన్నారు.

## కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణతతో విజయం సాధించండి

## ..550 పై మార్కులు వస్తే రూ.20 వేల నజరాన



**రాపూరు, మార్చి 13, ప్రభాతవార్త :** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించాలని గోనుపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీనాయకుడు ఈగా రాజా రెడ్డి కోరారు. శుక్రవారం గోనుపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరస్వతి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు వేదమంత్రాలతో సరస్వతి పూజను నిర్వహించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు హాల్ టిక్కెట్‌లను ఆయన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, గ్రామ సర్పంచ్ గోతాటి నారాయణమ్మతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజా రెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాలలో విద్యార్థులు ఈ ఏడాది పదవ తరగతి ఫలితాలలో 550 మార్కులు పైన సాధిస్తే వారికి తన సొంత నిధులను రూ. 20 వేలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పలువురు గ్రామస్తులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు హాల్‌టికెట్లు పంపిణీ



**కావలి, మార్చి 13 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం, సర్వాయిపాలెం జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రధానోపద్యాయులు తోట వెంకటేశ్వర్లు పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు హాల్ టిక్టెను పంపిణీ చేయడం జరిగిది. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు హాల్‌టికెట్లు తీసుకొన్న వెంటనే పేరు, తండ్రి, పుట్టినతేదీ, ఫోటోలను సరిచూసుకోవాలన్నారు. ఏమైనా తప్పులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పరీక్షల సమయానికి ముందే తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాన్ని ముందురోజు సందర్శించాలన్నారు. పరీక్షా సమయానికి ముందు ఒక గంట ముందుగా చేరుకోవాలని సూచించారు. ఆలస్యమైతే పరీక్షా హాలులోకి అనుమతించబడదని పేర్కొన్నారు. ఒత్తిళ్ళకు గురికాకుండా విద్యార్థులు క్రమశిక్షణతో పరీక్షలు రాసి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, బోధనేత సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా లుంబిని విద్యాలయంలో సరస్వతీ పూజా వేడుకలు



**చేజర్ల మార్చి 13 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని లుంబిని విద్యాలయంలో పదోతరగతి విద్యార్థిని విద్యార్థులు పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని శుక్రవారం సరస్వతీ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బి.రామయ్య ఆద్వర్యంలో సరస్వతీ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. పదో తరగతి పరీక్షలు 16 నుండి ప్రారంభం కానున్న నేపద్యంలో విద్యార్థిని విద్యార్థులకు సరస్వతీ అమ్మవారి కరుణా కటాక్షాలు ఉండాలని కోరారు. పదోతరగతి విద్యార్థిని విద్యార్థులు పరీక్షలలో బాగా వ్రాసేలా ఆశీర్వదించాలని సరస్వతీ అమ్మవారిని పూజించారు. పాఠశాల లోని విద్యార్థిని, విద్యార్థులందరు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు వచ్చే విధంగా అమ్మవారి దీవెనలు విద్యార్థులకు ఉండాలని కరస్పాండెంట్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న డాక్టర్ అర్జున్‌రెడ్డి




**బుచ్చి మార్చి 13 ప్రభాతవార్త :** టిడిపి యువనాయకులు డాక్టర్ అర్జున్‌రెడ్డి బుచ్చిరెడ్డిపాళెంలోని ఖాజానగర్‌లో మసీద్ వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముస్లీం మైనార్టీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అర్జున్‌రెడ్డి ముస్లీంలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లీం పెద్దలు ఆయన చేత ప్రార్దన చేయించారు. అనంతరం ఆయన స్వహస్తాలతో అందరికి బిరియాని పంచిపెట్టారు, ఈ కార్యక్రమంలో తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు, ఆర్ఐ శాంతకుమారి, నాయకులు వంశీదర్‌రెడ్డి, టౌన్ అద్యక్షులు గుత్తా శ్రీనివాసులు, జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యక్షులు ఎం.వి శేషయ్య, మోర్ల మురళీ, వింజం రామానాయుడు, నీటి సంఘం అద్యక్షులు బత్తల హరిక్రష్ణా, మైనార్టీనాయకులు వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్, పఠాన్ మహబూబాషా, వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, మైనార్టీ నాయకులు షేక్. షబ్బీర్, షేక్ ఫర్వీనా, యువనేత సుభానీ, షబ్బీర్, కౌన్సిలర్ రహమత్, పలువురు మైనార్టీనాయకులు పాల్గొన్నారు.

## హెచ్‌పీవీ టీకా తప్పనిసరిగా వేయించుకోవాలి



**దగదర్తి, మార్చి 13, ప్రభాతవార్త :** 14ఏళ్ల బాలికలు అందరూ హెచ్‌పీవీ టీకా తప్పనిసరిగా వేయించుకోవాలని డాక్టర్ అఖిల అన్నారు. దగదర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా హెచ్‌పీవీ టీకా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అఖిల మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హెచ్‌పీవీ టీకా కార్యక్రమం బాలికలకు భవిష్యత్తులో గర్భకోశ క్యాన్సర్ రాకుండా ఎంతగానో ఉపయోగపడు తుందని చెప్పారు. టీకాలు వేయించుకున్న బాలికలకు సర్టిఫికేట్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, హెల్త్ సూపర్‌వైజర్, స్టాఫ్ నర్సు, ఆరోగ్య కార్యకర్తలతో పాటు ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన




**వింజమూరు, మార్చి13, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ పరిధిలోని మద్దూరిపాపిరెడ్డి నగర్ చౌడమ్మ చెట్టు వద్ద మినరల్ వాటర్ ప్లాంట్‌కు శుక్రవారం ఉదయగిరి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేయనున్న వాటర్ ప్లాంట్‌కు శంకుస్థాపన గావించారు. మద్దూరి పాపిరెడ్డి వంశస్థులు వారి సొంత స్థలంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు కానుంది. ఈ సందర్భంగా వింజమూరుకు చేరుకున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ముందుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పల్లాల కొండారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ అల్పాహార విందుకు రాజగోపాల్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక రాజకీయాలు నియోజకవర్గ అభివృద్ధి పనులపై నాయకులతో మేకపాటి చర్చించారు. అనంతరం వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు భూమి పూజ గావించారు. ఈ సందర్భంగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు తన సొంత ఖర్చుతో వాటర్ ప్లాంట్ నిర్మించాలని సంకల్పించడం జరిగిందన్నారు. అంతే కాకుండా నియోజకవర్గంలో ఏ ప్రాంతంలో కూడా తాగునీటి సమస్య తలెత్తితే తాను తన వంతుగా తాగునీటి సమస్య పరిష్కరించేందుకు వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తమ మేకపాటి కుటుంబం ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందన్నారు. అంతే కాకుండా మద్దూరు పాపిరెడ్డి వంశస్థులు ఈ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించలని సంకల్పంతో మొన్నటి ఎన్నికల ప్రచారంలో ఈ ప్రాంత ప్రజలు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరగా అనివార్య పరిస్థితుల్లో అప్పట్లో చేపట్టలేకపోయామని తాను అప్పట్లో ఇచ్చిన హామీ మేరకు ఈ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ రేవునూరి శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లాల కొండారెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు తిప్పిరెడ్డి నారపరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ మద్దూరి చిన్ని కృష్ణారెడ్డి, మల్లిరెడ్డి విజయ రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ గణపం రమేష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా పబ్లిసిటింగ్ వింగ్ అధ్యక్షుడు అంకినపల్లి నరసింహారెడ్డి, నాయకులు ముస్లిం మైనార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ షేక్ తాటిచెట్ల కాలేశా, వైసీపీ యువ నయకులు పల్లాల ప్రసాద్‌రెడ్డి, బయ్యపురెడ్డి విజయ కృష్ణారెడ్డి, సూరం వినోద్‌రెడ్డి, మద్దూరి పెద్ద మస్తాన్‌రెడ్డి, చిన్న మస్తాన్‌రెడ్డి, మద్దూరు రాజగోపాల్‌రెడ్డి, మద్దూరి రామచంద్రారెడ్డి తదితర నాయకులు ఉన్నారు.

## ఆక్రమణకు గురవుతున్న వాగు పోరంబోకు భూములు

## ఏళ్ళు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు




**చేజర్ల మార్చి 13 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలో పలు గ్రామాల మీదుగా ప్రవహిస్తున్న నల్లవాగు పరిసర ప్రాంతాలు ఆక్రమణ దారుల చెరలో చిక్కుకున్నాయి. ఫలితంగా నల్లవాగు కుంచించుకోని పోయి వర్షాకాలంలో నీటి ప్రవాహం సాఫీగా సాగడం లేదు. ఫలితంగా నల్లవాగు కాజువేపై పవాహం ఆగిపోవడంతో వర్షకాలంలో రాకపోకలు స్తంభించడం పరిపాటిగా మారింది. వర్షాకాలంలో రోజులు తరబడి పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించి పోవడంతో విద్యార్థులు, బాలింతలు రోగులు, మహిళలు, రైతులు అత్యంత గడ్డు పరిస్దితి ఎదుర్కోవలసి వస్తుంది. రోగులు సకాలంలో వైద్యం పొందలేకపోతున్నారు. ఫలితంగా ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుంది. ఈనల్ల వాగు కలువాయి మండలంలోని గార్లపాడు, కెసి గోపవరం, చేజర్ల మండలంలోని నాగుల వెల్లటూరు, కాకివాయి, బిల్లుపాడు, యనమదల, తూర్పు కంభంపాడు, మడపల్లి, పుట్టుపల్లి, కోట్టాలు, ఉలవపల్లి, పెరమలపాడు, పుల్లనీళ్ళపల్లి గ్రామాల నుండి సంగం పెన్నానదిలో కలుస్తుంది. ఈగ్రామాలలో నల్ల వాగుకు ఇరువైపులా వాగు పోరంబోకు భూములు ఆక్రమణకు గురైవున్నాయి. వాటిని తొలగించాల్సిన అధికారులు, ప్రేక్షక పాత్రలో ఉన్నారని ఆరోపణలు ఉన్నాయి. యనమదల గ్రామంలో సుమారు 30 ఏకరాలు వాగు పోరంబోకు భూమి కలిగి ఉంది. ఇందులో అధికభాగం ఆక్రమణకు గురై వుంది. ఇటీవల గ్రామంలో రీసర్వేలో సైతం ఈ విషయాలు బట్టబయలు అయింది. అయిన ప్పటికి అధికారులలలో ఎలాంటి స్పందన లేకపోవడం వింత గొలుపుతోంది. గత వర్షాకాలంలోను ఈ భూములు ఆక్రమణకు గురైన ఫలితంగా యనమదల కాజువేపై 5 గ్రామాల ప్రజలు మండల కేంద్రమైన చేజర్లకు 15 రోజులుపాటు రాకపోకలు స్తంభించాయి. అంతే కాకుండాల యనమదల గ్రామంలోని పొలాలు నీటి మునిగి ఊరి అంచుకు నీరు చేరడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు సైతం పాఠశాలకు కళాశాలకు వెళ్ళకుండా ఆగిపోయారు. గ్రామస్తులు అన్ని విదాలా నరకయాతన అనుభవించారు. రాబోయే వర్షాకాలంలోలోపు అధికారులు స్పందించి వాగు పోరంబోకు ఆక్రమణలు తొలగించాలని కోరుతున్నారు. గత వర్షాకాలంలో సంభవించిన విపత్తు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు ఎలాంటి చర్యలు చేపడతారో వేచి చూడాల్సి వుంది. తహసిల్దారు వివర వాగు పోరంబోకు భూముల ఆక్రమణ అంశంపై చేజర్ల తహసిల్దారు మస్తానయ్యను ప్రభాతవార్త శుక్రవారం వివరణ కోరగా ఆయన ఇలా బదులిచ్చారు. వాగు పోరంబోకు భూములు ఎక్కడ అయితే ఆక్రమణకు గురై ఉన్నాయో నీటి పారుదల శాఖ, రెవిన్యూ శాఖ అధికారులు కలిసి సంయుక్తంగా పరిశీలించి ఆక్రమణ దారులకు నోటీసులు ఇచ్చి చర్యలు చేపడతామని అన్నారు.

## ఆర్కె ఉన్నత పాఠశాల నందు సరస్వతి పూజ



**వింజమూరు, మార్చి 13, ప్రభాతవార్త :** వింజమూరు మండల పరిధిలోని చాకలకొండలో ని రాధాకృష్ణ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు మండల విద్యాశాఖ అధికారి స్థానిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు పోలుబోయిన రమేష్, ఇన్‌ఛార్జి ప్రధానో పాధ్యాయురాలు సుభాషిణి ఆధ్వర్యంలో సరస్వతి దేవి పూజను ఘనంగా నిర్వహించారు. ముందుగా పూజారి రంగనాయకులు సరస్వతి దేవికి విశేష పూలతో విశేషాలంకరణలతో అలంకరించి, సరస్వతి దేవికి అష్టోత్తర శతనామావళి, పూజలు, అభిషేకాది అర్చనలు నిర్వహించారు. ఈ నెల 16వ తేదీ నుంచి జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నందు విద్యార్థులు ఘనమైన ఉత్తీర్ణతతో పాటు అత్యుత్తమ మార్కులు సాధించాలని సరస్వతి దేవిని ప్రార్థించారు. తదుపరి విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పోలుబోయిన రమేష్ యాదవ్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ఏ విధంగా పరీక్షలు రాస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయో చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తులసి రామ్ రెడ్డి, నరేష్ ప్రతాప్, మస్తానయ్య, మౌలాబి, వెంకటేష్, మోహన్‌రావు, వ్యాయామ ఉపాధ్యాయులు వెలుగోటి కృష్ణ, జూనియర్ అసిస్టెంట్ సూరా రామిరెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

## సంయుక్త సేవాసంస్థ సేవలు అభినందనీయం



**కావలి, మార్చి 13 ప్రభాతవార్త :** కావలి తుఫాన్ నగర్‌లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో సంస్థ సంరక్షణలోని పిల్లలకు, వృద్దులకు శుక్రవారం నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్థ అధ్యక్షురాలు లిఖిత అధ్యక్షతనపేదలకు సేవలందిస్తున్న డాక్టర్లు ఉషారాణి, పద్మజ, ఝాన్సీ, అనూష, మద్దాలి సంపూర్ణ, కళ్యాణి జిసుబ్రద్ద, హిమబిందు, పామూరి జయంతి, పామూరు మంజు, గోళ స్రవంతిలు ముఖ్య అతిథిగా విచేశారు. ఏరియా ఆసుపత్రి సూపరిండెట్ మాకాని ఉషాబాల చేతుల మీదుగా సన్మానించి జ్ఞాపకాలు అందజేశారు. సంయుక్త సేవాసంస్థ ద్వారా మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సతీష్, సురేంద్ర, సీనియర్ సభ్యులు ప్రసాద్‌రావు, అజిత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాద్రిపాలెంలో తాగునీటి ప్లాంట్ ఏర్పాటు



**వింజమూరు, మార్చి13, ప్రభాతవార్త :** వింజమూరు మండలం శంఖవరం గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటాద్రిపాలెంలో గ్రామస్తులు తాగునీటి అవసరం కోసం ఎంఎస్ఎన్ లాబరేటరీస్ హైదరాబాద్ వారి ఆర్థిక సహాయంతో వింజమూరుకు చెందిన ధరణి సేవా సమితి ఆధ్వర్యంలో తాగునీటి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ధరణి సేవా సమితి ప్రతినిధి యల్లాల రఘురామిరెడ్డి మాట్లాడుతూ ధరణి సేవా సమితి మేనేజింగ్ ట్రస్టీ యల్లాల మంజుల, గౌరవ సలహాదారు ప్రొఫెసర్ వైవి రామిరెడ్డి మార్గదర్శనంలో జిల్లాలోనిఅభివృద్ధి చెందని ప్రాంతాలైన ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గల గ్రామాలలో తాగునీటికి ఇబ్బందులు పడుతున్న ప్రజల కోసం అరబిందో ఫార్మా, ఎమ్మెన్నార్ ఫార్మా, ఐటీసీఎల్, స్పిక్, కోరమండల్, రిలయన్స్ ఫౌండేషన్, ఎంఎస్ఎన్ ఫార్మా, జేసన్స్ ఇండస్ట్రీస్, టాగ్రోస్ ఫార్మా, నయారా ఎనర్జీ మొదలైన పారిశ్రామిక సంస్థలకార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులతో వింజమూరు, మహిమలూరు, మాముదూరు, శంఖవరం, కాటేపల్లి, బుక్కాపురం, పడమటి కంభంపాడు, డీసీపల్లి, బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరు జయ భారతి హాస్పిటల్ అనుబంధ నర్సింగ్ కాలేజీ, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో బాలుర వసతి గృహం, రెడ్డి వారి కండ్రిక, దూబగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బొమ్మరాజు చెరువు మొదలైన 22 ప్రాంతాలలో ఇప్పటి వరకు దాదాపు కోటి రూపాయలు విలువైన 22 వాటర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, తెలియజేశారు. అదే విధంగా గతంలో ధరణి సేవా సమితి ఆధ్వర్యంలో వింజమూరు, మాముదూరు, మహిమలూరు మొదలైన ప్రాంతాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించే దానికి వాటికి ప్రత్యామ్నాయంగా వివిధ పారిశ్రామిక సంస్థల సహాయ సహకారాలతో దాదాపు పది లక్షల రూపాయలు విలువైన జనపనార బ్యాగులను ఇంటింటికి పంపడం జరిగిందని, కరోనా సమయంలో పంచాయతీలలోని పారిశుధ్య కార్మికులకు, వెనుకబడిన కాలనీలలో అవసరమైన వారికి మాస్కులు, శానిటరీలైజేషన్, ఆహారాన్ని ఉచితంగా అందించడం జరిగిందని తెలియజేశారు. పారిశ్రామిక సంస్థలు, దాతల సహాయంతో రాబోయే రోజులలో ఉదయగిరి నియోజకవర్గానికి చెందిన వెనుకబడిన గ్రామాలలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంఖవరం పంచాయతీ సర్పంచ్ భోగిరెడ్డి, మల్లీశ్వరి, భోగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, వింజమూరు మండల నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, మల్లె అశోక్, బత్తుల అజయ్, ఉప్పు వెంకటేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాల నందు పలు అంశాలపై అవగాహన



**కావలి, మార్చి 13 ప్రభాతవార్త :** రుద్రకోట, కావలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) స్మార్ట్ కన్స్ట్రక్షన్ ఆధునిక సివిల్ ఇంజనీరింగ్ బిఐఎం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనే అంశాలపూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సుశీల్‌కుమార్ ప్రియ అధ్యక్షతన శుక్రవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మదనపల్లె ఎంఐటిఎస్ డీమ్డ్ యూనివర్శిటికి చెందిన అసిస్టెంట్ ప్రొపెసర్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం స్కిల్ డెవలప్‌మెంటు కోఆర్డినేటర్ డాక్టర్ వి.బి.తురాజ్, సివిల్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొపెసర్ డాక్టర్ కె.ఇమ్రాన్‌ఖాన్ హాజరై విద్యార్థులకు విలువైన సమాచారం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ వి.బి.తురాజ్ మాట్లాడుతూ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగాలు, ఆటోమేషన్, స్మార్ట్ గ్రిడ్స్, భవిష్యత్తు ఉద్యోగ అవకాశాలు గురించి వివరించారు. డాక్టర్ ఇమ్రాన్‌ఖాన్ మాట్లాడుతూ సివిల్ ఇంజనీరింగ్‌లో బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం ద్వారా స్మార్ట్ నిర్మాణాలు, ప్రాజెక్టు మేనేజ్‌మెంటు ఆధునిక నిర్మాణ సాంకేతికతలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో కళాశాల విభాగాదిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమరజీవి విగ్రహ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేకి ఆహ్వానం



**కావలి, మార్చి 13 ప్రభాతవార్త :** అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ ప్రారంభోత్సవానికి రావల్సిందిగా రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ డైరెక్టర్, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహ ఆహ్వాన కమిటీ సభ్యుడు తటపర్తి వాసు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డిని శుక్రవారం వారి నివాసంలో కలసి ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా తటపర్తి వాసు ఈనెల 16న అమరావతిలో విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యేని విచ్చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైవ్య మీడియా చైర్మెన్‌డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, ఆర్యవైశ్య నాయకులు కోట కిశోర్‌బాబు, మురారిశెట్టి వెంకటేష్, వేమూరి సుధాకర్, మంచి కంటి మురళి తదితరులు పాల్గొన్నారు.

## పన్ను కట్టలేదని జెకె టైర్స్ షోరూమ్‌కు తాళం




**కావలి, మార్చి 13 ప్రభాతవార్త :** కావలి పురపాలక సంఘ పరిధిలని గాయత్రి నగర్ వద్ద ఉన్న జెకెటైర్స్ షోరూమ్‌కు సంబంధించి కావలి పురపాలక సంఘంకు గత గత మూడు సంవత్సరాలుగా ఇంటి పన్ను బాకీ ఉన్నందున పలుమార్లు ఈ బకాయిలపై చెల్లించాల్సిందిగా తెలియజేసినా పన్ను చెల్లించకపోవడంతో కావలి పురపాలక సంఘ కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్, పురపాలక సంఘం రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో ఇంటిపన్ను బాకీ ఉన్న భవనానికి వుక్రవారం తాళం వేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలో ఉన్న ఇంటిపన్నులు బకాయిదారులు అందరూ పన్నులు చెల్లించాలని లేని పక్షంలో పురపాలక సంఘం తరపున చర్యలు తీసుకోబడుతాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేసిన ఆర్టీఓ



**కావలి, మార్చి 13 ప్రభాతవార్త :** భద్రతా ప్రమాణాలు పాటించని ప్రైవేటు బస్సులపై స్థానిక రవాణ అధికారి మురళీధర్, మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ సుందర్‌రావు, ఎన్‌పోర్స్ మెంటు అధికారిణి సంధ్యలు ముసునూరు టోల్‌ప్లాజా వద్ద శుక్రవారం నాలుగు బస్సులను తనిఖీ చేసి రూ.38వేలు పెనాల్టి విధించారు. ఈ సందర్భంగా ఆర్టీఓ మాట్లాడుతూ ప్రైవేటు బస్సులు తప్పనిసరిగా భద్రతా ప్రమాణాలను పాటించాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా వాహనాలను నడిపితే చర్యలు తప్పవన్నారు. ఈకార్యక్రమంలో కావలి ప్రాంతీయ రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ గంగాభవాని అమ్మవారి తిరుణాళ్ళకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**కావలి, మార్చి 13 ప్రభాతవార్త :** పట్టణంలో వెలసిన శ్రీశ్రీశ్రీ గంగాభవాని అమ్మవారి తిరుణాళ్ళకు ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డిని ఆలయ ఉత్సవకమిటీ సభ్యులు శుక్రవారం ఆహ్వానపత్రిక ఇచ్చి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఈనెల 19న ఉగాదిరోజున జరిగే ఈ తిరునాళ్ళకు కరప్రతాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు సమాది వెంకట క్రిష్ణ, గుండ్లుపల్లి రమణయ్య, సన్నిబోయిన నారాయణ, దేవరాల సురేష్, జనిగర్ల మనోహర్, గుండ్లపల్లి శివాజి, నక్కాక్రిష్ణ చల్లారవి, కమల్ మల్లికార్జున పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య విద్యాసంస్థల్లో సరస్వతి పూజ



**అల్లూరు, మార్చి 13 ప్రభాతవార్త :** అల్లూరు నగర పంచాయితీ పరిధి నార్త్ మోపూరులోని శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం సరస్వతి పూజ నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ శివకుమార్ డైరెక్టర్ ఖాజా రహంతుల్లా, విద్యార్థులకు ఉచితంగా హాల్‌టికెట్లు ప్యాడ్లు, పెన్నులు, అందజేసి విద్యార్థులు శ్రద్దగా పరీక్షలు రాయాలని ఆశీర్వదించారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు కొప్పు శ్రీనివాసులు, కె.రాధాక్రిష్ణ, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీభారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు

**– ట్రస్ట్ చైర్మన్ కోటేశ్వరరావు**



**కోట, మార్చి 13, ప్రభాతవార్త :** కోట మండలం విద్యానగర్‌లోని షిరిడీ సాయిబాబా మందిరంలో ఈ నెల 19వ తేదీన శ్రీభారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ట్రస్ట్ చైర్మన్ కె.కోటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం కోటలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, కుటుంబ వ్యవస్థ, విలువలు, విశిష్టత గురించి సమాజ హితాన్ని దృష్టిలో పెట్టుకుని భావితరాలను తీర్చిదిద్దడానికి మనం ఎంచుకునే మంచి మార్గంలో అభివృద్ధితో విజయం సాధించాలని శ్రీభారత్ ట్రస్ట్ కోరుకుంటుం దన్నారు. సమాజ సేవ సంకల్పంతో సేవాభావం మూలసూత్రంగా చేసుకుని శ్రీభారత్ ట్రస్ట్ ముందుకు నడుస్తుందని కోటేశ్వరరావు వివరించారు. తీయని తెలుగు వెలుగులు ప్రతి కుటుంబంలో వెల్లివిరియాలని పూజ్యశ్రీ కమలానంద భారతి స్వామీజీ ఆశీస్సులు అందరికి అందించాలన్న ఆలోచనతో ఉగాది ఉత్సవాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. 19వ తేదీన ఉదయం 10 గంటలకు విద్యానగర్‌లోని సాయిబాబా మందిరంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. సాయంత్రం 4 గంటలకు వాకాడు మండలం తూపిలిపాలెం గ్రామంలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో కూడా ఉగాది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు కోటేశ్వరరావు చెప్పారు.

## పంచాయతీల్లో ఇక ప్రత్యేక పాలన

**కోట, మార్చి 13 ప్రభాతవార్త :** పల్లెల్లో త్వరలో ప్రత్యేక అధికారుల పాలన రానుంది. సర్పంచుల పదవీ కాలం ఏప్రిల్ 2తో ముగుస్తుంది. నిబంధనల ప్రకారం ఆలోపే ఎన్నికలు నిర్వహించాలి. కానీ, బిసి రిజర్వేషన్లు ఖరారు, డెడికేటెట్ కమిషనర్ నివేదిక, ఇతర సాంకేతిక, న్యాయపరమైన అంశాల నేపథ్యంలో జూన్ తర్వాతే స్థానిక ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఎన్నికలు జరిగే వరకు గ్రామ పంచాయతీ పాలనను ప్రత్యేక అధికారులకు అప్పగించేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. జిల్లాలో 700 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఆయా పంచాయతీల్లో ఎంపిడిఓ, డిప్యూటి ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ఇతర మండల స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించనున్నారు. ఒక్కొక్క అధికారికి రెండు మూడు లేదా అంతకుమించి పంచాయతీ బాధ్యతలను అప్పగించే అవకాశం ఉంది. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ముందు ప్రధానంగా బిసి రిజర్వేషన్ అంశం కొలిక్కి రావాల్సి ఉంది. స్థానిక సంస్థల్లో బిసిలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది. సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం రిజర్వేషన్ల అమలుకు రాష్ట్రప్రభుత్వం రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏకసభ్య డెడికేటెట్ కమిషన్‌ను నియమించింది. ఈ కమిషన్ 45 రోజుల్లో నివేదిక ఇవ్వాల్సి ఉంది. ఆ తర్వాత బిసి రిజర్వేషన్ ప్రక్రియ ప్రారంభించేందుకు మరో రెండు నెలలు సమయం పడుతుంది. దీనికితోడు రాష్ట్ర ఎన్నికల కమిష నర్ నీలంసాహ్ని పదవీ కాలం ఈ నెలాఖరుతో ముగియనుంది. తర్వాత కొత్త ఎస్ఇసిని నియమి ంచాలి. ఇవన్నీ పూర్తయ్యేసరికి జూన్ దాటే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## పీఎంపీ, డయాడాట్ ఫౌండేషన్ సేవలు ఎంతో అభినందనీయం

**– పరీక్షల సమయంలో భయానికి గురి కావొద్దు – పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ**

**– మాజీ వీఆర్వో దూడల వెంకయ్య**



**నెల్లూరు, మార్చి 13, ప్రభాతవార్త–వైద్యం :** బుజబుజ నెల్లూరులోని డీవీఎస్ఎం జిల్లా పిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం, దయాడాట్ ఫౌం డేషన్, కమ్యూనిటీ పారా మెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియే షన్ (పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్య ంలో పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్ను లు, పెన్సిళ్లు, ఎరేజర్లు, పాప్నర్లు, హాల్ టికెట్ భద్రప రిచే బ్రోచర్స్, లాంగ్ స్కేల్, పండ్లు, బిస్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ వీఆర్వో, పాఠశాల వ్యవస్థాపకులు దూడల వెంకయ్య మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షా కాలంలో ఎలాంటి భయానికి లోను కావద్దన్నారు. ఈ సంద ర్భంగా పరీక్షలకు అవసరమైనటువంటి విద్యా సామాగ్రిని అందజేసిన డయాడాట్ ఫౌండేషనన, పీఎంపీల సేవలు ఎంతో అభినందనీయమని కొనియాడారు. పదవ తరగతి విద్యార్థులకు ఇది అత్యంత కీలకమైన సమ యమని, ప్రణాళిక ప్రకారం చదువుకోవాలని, ఒత్తిడికి గురి కాకుండా ముందడుగు వేయాలని, సమయ పాలన చాలా ముఖ్యమని, పరీక్షా సమయంలో కాలక్షేపానికి తావు ఇవ్వకూడదన్నారు. ముఖ్యంగా సినిమా లకు దూరంగా ఉండాలన్నారు. ఆన్సర్ పేపర్ మీద అక్షరాలను గుండ్రంగా అర్ధమయ్యే రీతిలో రాయాలని తెలిపారు. తల్లిదండ్రులు కూడా ఇంట్లో చదువుకునే వాతావరణం కల్పించాలన్నారు. ప్రణాళికా బద్ధంగా చదివితే పరీక్షల్లో విజయం సాధించడం సులువవుతుందన్నారు. పదవ తరగతి పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించి గ్రామానికి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వెంకటరమణ, పాఠశాల వ్యవస్థాపకులు దూడల ప్రసాద్‌రావు, నగళ్ళ రాము, పీహెచ్ జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, దేవరకొండ శ్రీనివాసులు, డయాడాట్ ఫౌండేషన్ నాయకులు విలియం ఆంటోనీరాజా, చెన్నకేశవ, మీరా మోహిద్దీన్, ఆశిక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ గ్రామాలే లక్ష్యం

**– చెత్త సేకరణలో రాజీ పడేది లేదు – స్వచ్ఛ ఆంధ్ర– స్వర్ణాంధ్ర లక్ష్యసాధనకు అధికారులు, నాయకులు కృషి చేయాలి – కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురండి**






**నెల్లూరు అగ్రికల్చర్, మార్చి 13, ప్రభాతవార్త :** ప్రతి రోజు, ప్రతి గ్రామంలో చెత్త సేకరణ చేపట్టాలని రూరల్ మండలంలోని అన్ని గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని టీడీపీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నెల్లూరు రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో చెత్త సేకరించే ట్రై సైకిళ్ళ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. స్వచ్ఛ రథాన్ని చెత్త సేకరణ రిక్షాలు, డస్ట్ బిన్ల పంపిణీని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూరల్ మండలంలోని 18 గ్రామ పంచాయతీలకు 27 చెత్త సేకరించే ట్రై సైకిళ్లను నేడు పంపిణీ చేస్తున్నామన్నారు. వాటితో పాటు రూరల్ మండలానికి ఒక స్వచ్ఛ రథాన్ని కూడా అందించడం జరిగిందన్నారు. ఈ స్వచ్ఛ రథం ద్వారా మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంట్లో ఉపయోగించి, పనికి రాకుండా పోయిన వస్తువులను సేకరించి గ్రామాల్లో ఉన్న ప్రజలకు నిత్యవసర వస్తువులు అందించేలా రూపకల్పన చేయడం జరిగిందన్నారు. మండలంలోని గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడంతో పాటు స్వర్ణ గ్రామాలుగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిందని వివరించారు. ఇళ్ల వద్దకే చెత్త సేకరించే వాహనాలు వస్తున్నాయి. కనుక ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకుని స్వచ్ఛ గ్రామాలకు సహకరించాలని కోరారు. కూటమి నేతలు, సర్పంచ్‌లు, పంచాయతీ సెక్రటరీలు పూర్తి బాధ్యత తీసుకొని సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఏ గ్రామంలో అయినా చెత్త సేకరణ ఆగితే రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి ఫిర్యాదు చేయాలని కోరారు. స్వచ్ఛ ఆంధ్ర– స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశించిన స్వచ్ఛ గ్రామాల లక్ష్యానికి అనుగుణంగా మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బూడిద విజయ్ కుమార్, ఎంపీడీవో ఎంవీ రమణమ్మ, ఏవో శైలేంద్ర కుమార్, నెల్లూరు అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ మనుబోలు శ్రీధర్‌రెడ్డి, శ్రీవేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం చైర్మన్ ఇందుపూరు అచ్యుత శంకర్‌రెడ్డి, మాజీ చైర్మన్ వేమిరెడ్డి సురేందర్‌రెడ్డి, గుండ్లపాలెం పీఏసీఎస్ చైర్మన్ పముజుల ప్రదీప్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్డీ మీరా మొహిద్దీన్, ఈవోపీఆర్డీ జే.వెంకట రమేష్, డిప్యూటీ ఎంపీడీవో పద్మజ, పంచాయతీ సర్పంచ్‌లు, సెక్రట రీలు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బిల్లులు రాని వారు వచ్చి కలవండి

**నెల్లూరు, మార్చి 13, ప్రభాతవార్త :** ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 2014–19 సంవత్సరాల మధ్య ఉపాధి హామీ నీరు చెట్టు తదితర పథకాల కింద పనులు చేసి, ఇప్పటి వరకు బిల్లులు రాని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ వద్ద ఉన్న పత్రాలు తీసుకొని ఈనెల 14వ తేదీ శనివారం ఉదయం 9గంటల నుండి 12గంటల మధ్య నెల్లూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు టీడీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు శాసనమండలి సభ్యులు బీద రవిచంద్రని కలవవలసిందిగా తెలియజేశారు.

## నమ్మకం పెంచుకుని.. చోరికి పాల్పడ్డాడు

**నెల్లూరు క్రైమ్, మార్చి 13, ప్రభాతవార్త :** ఎంతో నమ్మకంగా ఉంటూ యజమాని కుటుంబం దగ్గర మంచి పేరు తెచ్చుకుంటున్నట్లు నటించి చివరకు ఆ ఇంట్లోనే చోరికీ పాల్పడ్డాడు ఒక ప్రబుద్ధుడు. ఈ సంఘటనలో నిందితుడిని వేదయపాలెం పోలీసులు శుక్రవారం మాధవ రోజు తీసుకొని చోరీ సొత్తు స్వాగతం చేసుకున్నారు. వేదాయపాలెం పోలీసు స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక ఇన్‌స్పెక్టర్ కె. శ్రీనివాసరావు కేసు పూర్వాపరాలను వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు కొండాయపాలెం ప్రాంతంలో రియల్‌ఎస్టేట్ వ్యాపారి శ్రీధర్‌రెడ్డి నివాసం ఉంటున్నారు. ఆయన వద్ద సత్యసాయి జిల్లా పెనుగొండ మండలం రేగిమేకల పల్లికి చెందిన కొందూరు శ్రీనివాసులరెడ్డి సహాయకునిగా పనిచేస్తున్నారు. ఈ నెల 5వ తేది సాయంత్రం శ్రీధర్‌రెడ్డి వ్యాపారానికి సంబంధించిన రూ. 16.50 లక్షల నగదును ఇంటికి తీసుకువచ్చి శ్రీనివాసులు రెడ్డికి ఇచ్చి బీరువాలో భద్రపరచమని చెప్పారు. ఆరో తేది శ్రీధర్ రెడ్డి నిద్రలేచి చూడగా సహాయకుడుతో పాటు బీరువాలో ఉంచిన రూ. 16.50 లక్షల నగదు, 55 గ్రాముల బంగారు గొలుసు కనిపించలేదు. దీంతో చోరి ఘటనపై బాధితుడు వేదాయపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన ఇన్‌స్పెక్టర్ కె. శ్రీనివాసరావు సాంకేతికత ఆధారంగా శుక్రవారం భగత్‌సింగ్ కాలనీ వద్ద శ్రీనివాసులరెడ్డిని అరెస్ట్‌చేశారు. నిందితుని వద్ద నుంచి రూ. 15.70 లక్షల నగదు, 55 గ్రాముల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు.




## రంజాన్ తోఫా పంపిణీ చేసిన సింహపురి సోషల్ సర్వీస్ ఫౌండర్ షేక్ నయమతుల్లా




**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 13, ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలోని 28వ డివిజన్, శాంతి నగర్ సింహపురి సోషల్ సర్వీస్ కార్యాలయం నందు రంజాన్ సందర్భంగా పేద ముస్లిం కుటుంబానికి 25 కేజీల బియ్యం కట్ట, నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సింహపురి సోషల్ సర్వీస్ ఫౌండర్ మాట్లాడుతూ ఈ రంజాన్ మాసంలో సింహపురి సోషల్ సర్వీస్ ద్వారా 5 నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడం జరిగింది. రంజాన్ మాసం సహనం, సేవాభావం సోదరభావానికి ప్రతీక అని తెలిపారు. పేద ముస్లిం కుటుంబాలు పండుగను సంతోషంగా జరుపుకోవాలని లక్ష్యంతో ఈ రంజాన్ తోఫాలను అందజేస్తున్నామని తెలిపారు.

## బీజేపీ మండల సమావేశం



**ఉదయగిరి, మార్చి 13, ప్రభాతవార్త :** ఉదయగిరి బీజేపీ మండల పార్టీ అధ్యక్షురాలు పి.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో మండల సమావేశం ఉదయగిరి పార్టీ ఆఫీసులో జరిగింది. 24న సాయంత్రం 5గంటల నుండి 25 సాయంత్రం ఐదు గంటల వరకు మండల ప్రశిక్షణ కార్యక్రమం శ్రీ అడివి పేరంటాలమ్మ కళ్యాణ మండపంలో పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ మహ అభియాన్ 2026 బీజేపీ జాతీయ పార్టీ పిలుపు మేరకు ప్రశిక్షణ కార్యక్రమం నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో బీజేపీ బూత్ కమిటీ అద్యక్షులు క్రియాశీలక సభ్యులు మండలంలో జిల్లా రాష్ట్ర బాధ్యతలో ఉన్న వారందరికి ప్రశిక్షణ నిర్వహించబడును పై కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేవైఎం నూతనంగా ఇన్‌చార్జిగా నియమితులైన లెక్కల రాజశేఖర్‌రెడ్డిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మూలే మాధవరెడ్డి, శ్రీహరి బీజేవైఎం అధ్యక్షుడు మొక్క అఖిల్ కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు జైపాల్ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ సోషల్ మీడియా ప్రముఖ నారాయణరెడ్డి, కార్తీక్, రాము, శ్రీరాములు, సూర్యనారాయణరెడ్డి వల్లభ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో కాఫీ షాపు దగ్ధం



**ఉదయగిరి, మార్చి 13, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరికి చెందిన షేక్ షారుక్ మదీనా టీకేఫ్‌ను అర్ధరాత్రి 12గంటల సమయంలో దగ్ధం చేసిన దుండగులుఅంతటితో ఆగకుండా యజమాని షేక్ షారుక్ ఇంటికి వెళ్లి బైక్‌ని కూడా దగ్ధం చేశారు. సమాచారం అందుకున్న ఉదయగిరి ఎస్సై ఇంద్రసేనారెడ్డి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి



**బిట్రగుంట మార్చి 13 ప్రభాతవార్త :** విజయవాడ రైల్వే డివిజన్ లోని కావలి రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో తలమంచి అల్లూరు రోడ్డు రైల్వే స్టేషన్ మధ్య గుర్తుతెలియని సుమారు 27 సంవత్సరంల వయసు గల మగ వ్యక్తి బెంగళూరు టు గౌహతి వెళ్ళు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ లో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు జారిపడ్డ వలన శుక్రవారం మృతి చెందాడని రైల్వే పోలీసులు తెలిపారు. మృతుడు . దుస్తులు నలుపు రంగు టీ షర్టు మరియు లైట్ బ్లూ కలర్ జీన్ ప్యాంటు ధరించి ఉన్నాడని తన ఎడమ చేతి పైన జోకర్ టాటూ గుర్తు కలిగి ఉన్నదన్నారు . అతని ఎత్తు 4ఖి5, ఎరుపు రంగు. ఉన్నారన్నారు మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## రూ.70లక్షలు వయోనా ఫ్యాక్టరీ బకాయిలు!

## పన్ను రాబట్టడంలో అధికారులు వైఫల్యం




**కొడవలూరు, మార్చి 13, ప్రభాతవార్త :** మండలంలోని రేగడిచెలిక పంచాయతీ పరిధిలో ఉన్న వయోనా ఫ్యాక్టరీ పన్ను ఇప్పటికి రూ.70 లక్షలు బకాయిలు ఉన్నాయి.అధికారులు ఎందుకు వసూలు చేయడం లేదో అనుమానాలు వెళ్లవెత్తు తున్నాయి. ప్రభావం : పన్నులు రాకపోవడం వల్ల అభివృద్ధి పనులు ఆగిపోవడం, స్థానిక సంస్థల ఆదాయం తగ్గడం జరుగుతుంది. రేగడిచెలిక వయోనా ఫ్యాక్టరీల పన్ను వసూళ్లలో ఎగవేస్తున్నా,అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. గత రెండు సంవత్సరాలుగా ప్రధాన ఫ్యాక్టరీలు ఆస్తి, నీటి పన్నులు చెల్లించకపోవడంతో బకాయిలు సుమారు రూ.70లక్షలు పైగా పేరుకుపోయాయి. అధికారుల మౌనం. అనుమానం పన్ను వసూళ్లలో కీలక పాత్ర పోషించాల్సిన సంబం ధిత అధికారులు, ఫ్యాక్టరీల యజమానులతో కుమ్మక్కై నోటీసులు ఇచ్చి వదిలేస్తున్నారనే ఆరోపణలు వస్తు న్నాయి. చిన్న వ్యాపారులపై ఒత్తిడి తెచ్చే అధికారులు, పెద్ద ఫ్యాక్టరీల విషయంలో ఎందుకు మెతక వైఖరి అవలం బిస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.నిలిచిపోయిన అభివృద్ధి:ఈ మొండి బకాయిల వల్ల స్థానిక సంస్థ ఆదాయం తగ్గి, అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయి. జిల్లా అధికారులు స్పందించి, చర్యలు తీసు కుని బాకీ పడ్డ పన్నును వసూలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.వివరణ: మండల స్వర్ణ గ్రామీణ అధి కారి శ్యామ్ సుందర్ ను ప్రభాతవార్త వివరణ కోరగా వయోనా ఫ్యాక్టరీ రూ. 70 లక్షలు బకాయిలు ఉన్నా యి నోటీసులు జారీ చేసాం, అయినా ఫ్యాక్టరీ యాజమాన్యం స్పందించడం లేదని ఆయన వివరించారు.

## ఓటర్ల జాబితా త్వరితగతిన పూర్తి చేయాలి




**విడవలూరు,మార్చి13 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయాన్ని జిల్లా పరిషత్ జడ్పీ సీఈవో శ్రీధర్ రెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులతో ఓటర్ల జాబితా తయారీ, స్వచ్ఛ రథం, పన్ను వసూళ్లు, జి ఎస్ డబ్ల్యూ ఎస్ తదితర అంశా లపై రివ్యూ చేశారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ ఓటర్ జాబితా పై ప్రత్యేక శ్రద్ధ చూపించాలి, పన్ను వసూళ్ల వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో నగేష్ కుమారి, పరిపాలన అధికారి వెంకటరమణమ్మ, ఈవోపీఆర్డి మస్తాన్ ఖాన్, మండల స్వర్ణ గ్రామీణ అధికారి శ్రీనివాసులు రెడ్డి, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి వన్ మంత్ వన్ విలేజ్ గ్రామ సభ

**– తహశీల్దార్ చంద్రశేఖర్**



**విడవలూరు, మార్చి 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చౌకచర్ల గ్రామ పంచాయతీ కార్యాల యంలో "వన్ మంత్ వన్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రత్యేక గ్రామ సభ నిర్వహిం చారు. ఈ సభకు తహశీల్దార్ కె. చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ సభలో ప్రధానంగా ఆధార్, మొబైల్ నెంబర్ సరి చేయుట4, సర్వే కొరకు 3 అర్జీలు వచ్చినవి. గ్రామస్తుల సమస్యలను సత్వరమే పరిష్కరించి,వన్ మంత్ వన్ విలేజ్ ద్వారా గ్రామాన్ని ఆదర్శంగా మారుస్తాం" అని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ అబ్దుల్ సలాం, టిడిపి నాయకులు కొల్లు చిన్న వెంకయ్య, వీఆర్వో నల్లబోతు శ్రీనివాసులు, కార్యదర్శి, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జడ్పి సీఈవో కు అభినందనలు తెలిపిన ఎంపీడీవో



**కొడవలూరు,మార్చి13 ప్రభాతవార్త:** మండల ప్రజా పరిషత్ కార్యాలయం కు జిల్లా పరిషత్ సీఈఓ శ్రీధర్ రెడ్డి శుక్రవారం విచ్చేయడంతో ఆయనను స్థానిక ఎంపీడీవో వెంకట సుబ్బారావు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి సత్కరిం చారు. కొద్దిసేపు మండల అభివృద్ధి విషయాలను ఎంపీడీవో, సీఈవో తెలియపరచుకొని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల స్వర్ణ గ్రామీణ అధికారి శ్యాంసుందర్, పరిపాలన అధికారి రాంప్రసాద్, సీనియర్ జూనియర్ అసిస్టెంట్లు, హరీష్, కిరణ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన విద్య



**కోవూరు, మార్చి 13 ప్రభాతవార్త :** అంగన్ వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తున్నామని, ఈ కేంద్రాలను తల్లులు సద్వినియోగం చేసుకో వాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల అన్నారు. కోవూరు ప్రాజెక్టు పరిధిలోని లేగుంటపాడు అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం అంగన్‌వాడీ పక్షోత్సవాల సందర్భంగా గర్భవతులకు, బాలింతలకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలకు, చిన్నారులకు కేంద్రాల ద్వారా బలవర్ధకమైన పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఏఎన్ఎం కళావతి వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సుజాతమ్మ, మనీష, ఆయా రమీజా, తదితరులు ఉన్నారు.

## మహిళలు కష్ట సమయాల్లో ధైర్యంగా ఉండలి

## తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి



**కొడవలూరు, మార్చి 13, ప్రభాతవార్త :** మండల కేంద్రం షాదీ మందిరంలో ఉమెన్స్ డే నిర్వాహకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొనడంతో ఉత్తమ మహిళా అవార్డును ఉమెన్స్ డే నిర్వాహకులు అందజేశారు. ఆమె మాట్లాడుతూ జీవితంలో ప్రతి ఒక్కరికీ సమస్యలు వస్తాయి. కొన్నిసార్లు ఉద్యోగ ఒత్తిడి, కుటుంబ సమస్యలు లేదా ఆర్థిక ఇబ్బందులు ఉండవచ్చు. స్వతంత్ర మహిళ అంటే సమస్యలతో భయపడకుండా వాటికి పరిష్కారం కనుగొనడానికి ప్రయత్నించే వ్యక్తి. పడిపోయినా మళ్లీ లేచి ముందుకు వెళ్లే ధైర్యం ఉండటం నిజమైన బలమన్నారు. ఈరోజు మహిళలు విజయాలు, పోరాటాలు, వారి హక్కులను గుర్తు చేసుకునే ప్రత్యేక రోజు. నేటి కాలంలో మహిళలు ప్రతి రంగంలో ముందుకు సాగుతూ తమ ప్రతిభను చాటుతున్నారని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమెన్స్ డే కార్య నిర్వాహకులు, ఏపీఎం కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు నిరంతర ప్రక్రియ



**కోవూరు, మార్చి 13 ప్రభాతవార్త :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం కోవూరు నియోజకవర్గ పరిధిలో రాజకీయ పార్టీ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది ప్రధానమని, దీనిని దృష్టిలో పెట్టుకుని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదయ్యేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు తమవంతుగా సహకరించాలన్నారు. అదేవిధంగా మార్పులు, చేర్పులు, తదితర వాటిపై పార్టీ నాయకులు సహకరించి ఈ కార్యక్రమాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ సతీష్, డిప్యూటీ తహసీల్దార్ బషీర్, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## రోగ నిర్ధారణలో ల్యాబ్ టెక్నీషియన్స్ పాత్ర కీలకం

**– ప్రభావతి చారిటబుల్ ట్రస్టు సేవలు నిరుపమాణం**





**కోవూరు, మార్చి 13 ప్రభాతవార్త :** రోగ నిర్ధారణ చేయడంలో ల్యాబ్ టెక్నీషియన్స్ పాత్ర అత్యంత కీలకమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత అన్నారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ల్యాబ్ టెక్నీషియన్స్‌డే సందర్భాన్ని పురస్కరించుకుని పెద్ది ప్రభావతి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కోవూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్స్ కరోనా సమయంలో చేసిన సేవలు నిరుపమానం అన్నారు. రక్త కణజాలాలు, ఇతర నమూనాలను పరీక్షించి వ్యాధి నిర్ధారణకు అవసరమైన డేటాను వైద్యులకు అందించడంలో వారు చేస్తున్న పాత్ర ఎంతో కీలకమన్నారు. అటువంటి వారి సేవలను గుర్తించి ట్రస్టు నిర్వాహకులు వారిని ఈ విధంగా సత్కరించడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆరోగ్య సంరక్షణలో ల్యాబ్ టెక్నీషియన్ల పాత్ర ఎంతో కీలకమన్నారు. మొత్తం రోగి యొక్క శ్రేయస్సుకు ఘననీయంగా దోహదపడే ల్యాబ్ టెక్నీషియన్లకు ఈ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లీలావతి మాట్లాడుతూ ఖచ్చితమైన సకాలంలో ఆరోగ్య సంరక్షణను రోగికి అందించడంలో ల్యాబ్ టెక్నీషియన్‌లు చేస్తున్న సేవలు నిరుపమాణం అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని భారతదేశంలో ప్రతి సంవత్సరం మార్చి 13న ల్యాబ్ టెక్నీషియన్స్ డేను నిర్వహిస్తున్నామన్నారు. కొంతమంది కోట్లలో డబ్బు ఉన్నా సేవ చేయాలనే ఆలోచన కొందరిలో ఉంటుందని, అటువంటి కోవకు చెందిన వారే ట్రస్టు నిర్వాహకులు అన్నారు. ట్రస్టు నిర్వాహకులు నాగార్జున, సత్యవతి దంపతులు , చైతన్య, శ్రావణి దంపతులు, వెంకటేశ్వర్లు, శివప్రియ దంపతులు ప్రత్యే కంగా చొరవ తీసుకుని ఇటువంటి మంచి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సునీల్, డాక్టర్ సలావుద్దీన్, సీనియర్ ఫార్మాసిస్ట్ నరసింహులు, శ్రావణ్‌కుమార్‌లు ట్రస్టు సభ్యులు వి. నిఖిల్, పలు సూచనలు చేశారు. అనంతరం ట్రస్టు ఆధ్వర్యంలో కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లకు ట్రస్టు సభ్యులు వి. నిఖిల్, శాలువా, మెమెంటో, ప్రశంసాపత్రంతో ఘనంగా సత్కరించారు.

## హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేసుకోవాలి



**కోవూరు, మార్చి 13 ప్రభాతవార్త :** ఆడపిల్లలకు గర్భసంచి ముఖద్వారానికి క్యాన్సర్ వ్యాధి రాకుండా ఉండేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను ప్రారంభించడం జరిగిందని, దీనిని 14 సంవత్సరాలు నిండిన ఆడపిల్లలు పూర్తిస్థా యిలో వేయించుకోవాలని ఇనమడుగు ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నిరంజన్ తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం 14 సంవత్సరాలు దాటిన చిన్నారులకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను మూడు నెలల పాటు వేయడం జరుగుతుందని, ప్రతి ఆడపిల్ల తప్పనిసరిగా ఈ టీకాను వేసుకోవాలన్నారు. అనంతరం టీకా వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ నాగరాజు, సీహెచ్‌వో కృష్ణమ్మ, వీహెచ్ఎన్ ప్రభావతి, సూపర్‌వైజర్ ఇలియాజ్, హెచ్‌వీ విజయమ్మ, జి. రమణ, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజ

**– ఆకట్టుకున్న నృత్యాలు**



**కోవూరు, మార్చి 13 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం సరస్వతి పూజా కార్యక్రమాన్ని రుత్వికులు సుబ్బయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపా ధ్యాయులు సోఫియా కిరణ్మయి మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పదవ తరగతి అనేది ప్రధాన ఘట్టమని, దీనిని దాటితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి విద్యార్థి సోమవారం నుంచి నిర్వహించే పరీక్షల్లో కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు ఉన్నారు.

## పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలి



**కోవూరు, మార్చి 13 ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు అత్యంత ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ సయ్యద్ జుల్ఫికర్ ఆలీ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థి హరికృష్ణ, నాగేశ్వరరావు, తదితరులు కలిసి పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల కోసం అవసరమైన కిట్లను, వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన పలు కార్యక్రమాలు షభను అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు నాయుడు, పిగిలం ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ, సంక్షేమాధికారి విజయకుమార్, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ వెంకటేష్‌లు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్దం : ఎంఇఒ. జి.శిరిష



**కోట, మార్చి 13, ప్రభాతవార్త :** పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఈ నెల 16 నుంచి జరగను న్నాయి .ఉద'యం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతాయి. పరీక్ష కేంద్రానికి అరగంట ముందే చేరుకోవాలని ఎంఇఒ జి.శిరిష కోరారు.శుక్రవారం స్దానిక ఎంఇఒ కార్యాలయూంలో ప్రభాతవార్తతో ఆమె మాట్లాడారు.పరీక్ష కేంద్రానికి 30 నిమషాల ముందే చేరుకొవాలన్నారు. పరీక్ష ఏర్పాట్లు విధి విధానాల తదితర అంశాలపై ఆమె మాట్లాడారు.ఆరు కేంద్రాల్లో విద్యార్దులు పరీక్షలు రాయనున్నానని చెప్పారు. కోట ,జెడ్పిబాలు రు,బాలికల, ప్రగతిస్కూల్,ఎస్‌సి గురుకులం, విద్యానగర్‌లోనిబాలభారతిస్కూల , చిట్టేదులోని ఎస్‌టి గురుకులంలో పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షలు సజా వుగా నిర్వహించేందుకు ఒక చీఫ్‌సూ పంటెండెంట్, 12 మంది డిపార్ట్‌మెంట్ ఆఫీసర్స్, 49 మంది ఇన్వి జిలేటర్ల నియామించామన్నారు. స్టిటింగ్ స్క్వాడ్ ఎంఇఒ 2 మస్తానయ్య చిట్టేడు ఎస్‌టి గురుకులంలో పర్యే వేక్షణలో ఉంటారని ఆమె చెప్పారు.పరీక్ష కేంద్రాల్లోని ఒక్కో గదిలో 16 నుంచి 24 మంది కూర్చొనేలా బల్లలు ఏర్పాటు చేశాం, ఎక్కడైనా నేలపై కూ ర్చొని పరీక్ష రాస్తున్నట్లు ఫిర్యాదులు అందితే సంబంధింత అధికారులపై చర్యలు తీసుకొవడం జరుగు తుందన్నారు. పరీక్షల నిర్వాహణకు సంబంధించిన బందో బస్తు ఏర్పాటు చేశామని విద్యార్దులు కోసం ఆయా కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేశామన్నారు. ఆర్టీసీ అధికారులతో మాట్లాడాం, .పదోతరగతి హాల్ టికె ట్ చూపించి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చును.ఇప్పటికే పరీక్ష కేంద్రాల జబితా ఆర్టీసీ అధికారులకు అందజేశామన్నారు.ఆయా కేంద్రాల్లో సీసీ కెమారాల పరేవ్యేక్షణలో ఈ పరీక్షలు జరుగుతాయన్నారు.

## జాతీయస్థాయి ఆర్చరీ పోటీలకు జిల్లా క్రీడాకారుల ఎంపిక



**నెల్లూరు, మార్చి 13, ప్రభాతవార్త-విద్య** నూజివీడులోని శ్రీపార్ధసారధి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఆర్చరీ చాంఫియన్ షిప్ పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడా కారులు విజేతలై జాతీయస్థాయి పోటీలకు ఎంపికైయ్యారు. ఈ సందర్బంగా నెల్లూరు జిల్లా ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్ష్య కార్యదర్శులు శ్రీహర్ష, పావురాల వేణులు మాట్లాడుతు అండర్ 10 కాంఫౌండ్‌రౌండ్ బాలుర విభాగంలో కే.తన్విష్, పి.నిహాల్ మనోహర్, జి.వేదాంత్, ఏ.నిశాంత్‌రెడ్డిలు ఎంపికైయ్యారని, బాలికల విభాగంలో అహనాశ్రీ, సాయి శిశిరారెడ్డిలు ఎంపికైయ్యారని తెలిపారు. అండర్ 13 కాంఫౌండ్ రౌండ్ బాలురవిభాగంలో ఎం.చైనత్య విష్ణు,పి.లక్ష్మీషణ్ముగలు ఎంపిక కాగా బాలికల విభాగంలో జి.మేధా సింగ్ , టి.సుహాసినిలు ఎంపికైయ్యారని పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 26నుండి గుంటూరులో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.విద్యార్దులు జాతీస్థాయి పోటీలకు ఎంపిక కావటం పట్ల వారు హర్షం వ్యక్తంచేశారు.

## ఎమ్మెల్సీ పర్వతరెడ్డి ఆధ్వర్యంలో ముస్లీం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ



**నెల్లూరు,మార్చి13 ప్రభాతవార్త-విద్య** తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, వైకాపా నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం నగరంలోని స్ధానిక 39వ డివిజన్‌లని పాములమాల్యం, కసాయివీధి, తదితర ప్రాంతాల్లో 200కుపైగా పేద ముస్లీం కుటుంబాలకు రంజాన్ తోఫా న పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ మాట్లాడుతు ముస్లీం ప్రజలకు రంజాన్ పవిత్ర మాసంలో రంజాన్ తోఫా పేరుతో నిత్యావసరాలను పంపిణీచేసిన వైకాపా విద్యార్ధి విభాగం అధ్యక్షులు తౌఫిక్ అభినందనీయుని తెలిపారు. రంజాన్‌ను ప్రజలు అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు. అనంతరం మస్లీ ప్రజలకు ఆయన ముందస్తు రంజాన్ సుభాకాంక్షలను తెలిపారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మల్లి నిర్మల, మాణికలసనీల్, వావిలేటి ప్రసన్న, కమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## జెనెక్స్‌లో అమర్ రాజా గ్రూప్స్ ప్రాంగణ ఎంపికలు



**నెల్లూరు,మార్చి13 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్ధానిక పార్ధసారధి నగర్‌లోని జెనెక్స్‌విజన్ గ్రూప్స్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో శుక్రవారం ప్రముఖ సంస్ద అయిన అమర్ రాజా గ్రూప్స్‌లో ఉద్యోగు ఎంపిక కోసం ప్రాంగణ ఎంపికలను చేపట్టారు. ఈ సందర్బంగా విద్యా సంస్దల ఛైర్మన్ ఎన్.వెంగళరెడ్డి, పి.కొండల రావులు మాట్లాడుతు ప్రముఖ సంస్దలు తమ విద్యాసంస్దల్లో ప్రాంగణ ఎంపికలను నిర్వహించటం సంతోషంగా ఉందన్నారు. ఈ ఎంపికల్లో బికాం,బిబిఏ విద్యార్దులు 22మంది ఫైనల్ రౌండ్‌కి ఎంపిక కాగా అందులో 12 మంది ఉద్యోగాలకు ఎంపికకావటం హర్షనీయమని తెలిపారు. తమ విద్యార్దులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముందుకు వచ్చిన అమర్ రాజా సంస్దకి వారు ధన్యవాదాలు తెలిపారు. అలాగే రానున్న రోజుల్లో మరిన్ని సంస్దలతో ప్రాంగణ ఎంపికలను నిర్వహించేదుకు కృషిచేస్తున్నామని పేర్కొన్నారు. కాగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్దులను విద్యాసంస్దల డైరెక్టర్లు, అమర్‌రాజా సంస్ద హెచ్, ప్రతినిధులు, అభినం దించారు.ఈ కార్యక్రమంలో సంస్ద ప్రతినిధులు, కళాశాల డీన్, ప్రిన్సిపాల్, అద్యాపకులు పాల్గొన్నారు.

## మహా రాష్ట్రీయన్ ఆఫ్ధి ఇయర్ అవార్డును అందుకున్న మలబార్

**నెల్లూరు, మార్చి 13 ప్రభాతవార్త-విద్య** వినియోగదారులకు ఉత్తమమైనసేవలు, నాణ్యమైన వస్తువులను అందించి అందరి మన్ననలు అందుకున్న సందర్బంగా లోకమత్ మహారాష్ట్రీయన్ ఆఫ్ది ఇయర్ అవార్డు 2026ను , బిజినెస్ భూషన్ అవార్డును మలబార్(గ్రూప్స్ చైర్మన్ ఎంపీ అహమ్మద్ అందుకున్నారు. ఈ సందర్బంగా శుక్రవారం నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా సంస్ద ప్రతినిధులు మాట్లాడుతు ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ విధాననిర్ణేతలు, పరిశ్రమ నిర్వాహకులు, వ్యాపార, వినోద రంగాలకు చెందిన ప్రముఖులు హాజరు అయ్యారన్నారు. ముఖ్య మంత్రి దేవేంద్ర ఫడ్నవీస్,ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాద్‌షిండే, లోకమత్‌చైర్మన్ విజయ్‌దర్దా, లతోపాటూ వివిధ శాఖల మంత్రులు పాల్గొనటం జరిగిందన్నారు. మలబార్ గోల్డ్ సంస్దను తీర్దదిద్దటంలో అహమ్మద్ చేసిన కృషిని అభినందిస్తూ వారికి ఈ అవవార్డును ప్రధనం చేశారు.సంస్ద ప్రతినిధులు తదితులు పాల్గొన్నారు.

## 5లక్షల ప్రమాద బీమా అందజేసిన ఎమ్మెల్యే



**కావలి, మార్చి 13 ప్రభాతవార్త :** కావలి రూరల్ మం డలం సిరిపురం గ్రామానికి చెందిన టిడిపి కుటుంబ సభ్యుడు పీపాల దుర్గాబాబు విద్యుత్‌షాక్‌కు గురై ప్రమాద'వశాత్తు మృతి చెందిడం జరిగింది. ఆయనకు టిడిపి సభ్యత్వం కలిగి ఉండడంతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి నుండి మంత్రి నారాలోకేష్‌బాబు పంపిన రూ. 5లక్షల సాయంను ఎమ్మెల్యే శుక్రవారం మృతుని భార్య హైమావతికి అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయ కులు నాయుడు రామ్‌ప్రసాద్, ప్రసన్నకుమార్, జలరావులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవం విజయవంతం



**కోవూరు, మార్చి 13 ప్రభాతవార్త :** కోవూరులోని మైథిలి సెంటర్‌లో గురువారం నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవం పూర్తి స్థాయిలో విజయ వంతం చేసిన పార్టీ నాయకులకు, కార్య కర్తల కు, అభి మానులకు ప్రత్యేక కృత జ్ఞతలు తెలుపుతున్నా మని మండల పార్టీఅధ్యక్షుడు అనూప్‌రెడ్డి తెలి పారు. ఈ మేరకు శుక్రవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 16 నెలల పాటు అక్రమంగా జైలు శిక్ష అనుభవించిన జగన్‌మోహన్‌రెడ్డి వెనుకడుగు వేయక దివంగత నేత వైఎస్సార్ వారసుడిగా 2019లో ప్రభంజనం సృష్టించి అధికారాన్ని కైవసం చేసుకున్నారన్నారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభి వృద్ధి పథంలో ముందుకు సాగిందన్నారు. ఆయన పాలనలో ఆరోగ్యశ్రీ ద్వారా 25 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందితే నేడు ఏ ఆస్పత్రికి వెళ్లినా వైద్యం దొరకని పరిస్థితి నెలకొందన్నారు. మరలా అటువంటి పాలన కావాలని ప్రజానీకం కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## సిఎం చంద్రబాబు రైతుల పక్షపాతి ప్రతిరైతుకు అండగా ఉంటా ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, మార్చి 13 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు రైతుల పక్ష పాతి అని కావలి ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 3వ విడత అన్నదాత సుఖీభవ, 22వ విడత పిఎం కిసాన్ కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక కలయిక కళ్యాణ మండపంలో ఏడిఏ సిహెచ్ నాగరాజు ఆద్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొని నాలుగు మండలాలకు రూ. 10.14కోట్లు చెక్కును ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అన్నదాత సుఖీభవ రైతులు 18,305మంది పిఎం కిసాన్ రైతులు 14,029కి ఉన్నారన్నారు. కేంద్రంలో నరేంద్రమోడీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత నారాలోకేష్‌బాబులు సంపూర్ణ మైన పాలనను అందిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ప్రతి రైతులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు, రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## సీఎండీ ఆదేశాల అమలుపై నెల్లూరు టౌన్ అధికారులతో సమీక్ష

### పి.ఎం.సూర్య ఘర్ సోలార్ పురోగతిని వేగవంతం చేయాలి - సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.రాఘవేంద్రం



**నెల్లూరు, మార్చి 13, ప్రభాతవార్త-వైద్యం :** ట్రిప్పింగ్స్ తగ్గింపులో నెల్లూరు టౌన్ టీంకు సీఎండీ ప్రశం సలు ఈ రోజు విద్యుత్ భవన్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ కె.రాఘవేంద్రం నెల్లూరు టౌన్ డివిజన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎండీ రివ్యూ సమావేశంలో ఇచ్చిన దిశానిర్దేశాలను సమగ్రంగా చర్చించి, ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను క్షేత్రస్థాయిలో సమ ర్ధంగా అమలు చేయా లని అధికారులకు ఆదేశాలు ఇచ్చారుఈ సందర్భంగా సీఎండీ రివ్యూ సమావేశంలో పేర్కొన్న ముఖ్యాంశాలను వివరించారు. PM Surya Ghar సౌరపథకాల పనులను వేగవంతం చేయా లని సూచించారు. శాఖలో డిసిప్లిన్‌ను మరింతగా పాటించాల్సి న అవసరం ఉందని, ముఖ్యంగా వినియో గదారులతో మాట్లాడే తీరు మరింత మెరుగుపరచాలని తెలిపారు.ట్రాన్స్ ఫర్స్ విషయంలో ఎలాంటి ఒత్తిళ్లు తీసుకురావద్దని, ప్రస్తుతం మధ్యలో ట్రాన్స్ ఫర్స్ ఉండవని, జనరల్ ట్రాన్స్ ఫర్స్ సమయంలో సిస్టమ్ ప్రకా రం నిర్వహిస్తామని తెలిపారు ఎవరు ఎలా పనిచేస్తున్నారో పూర్తిగా తనకు తెలుసని, ప్రతి విషయాన్ని గమ నిస్తున్నానని సీఎండీ పేర్కొన్నట్లు వివరించారుఇటీవల నిర్వహించిన జాబ్ మేళాలో సుమారు 520 మంది పాల్గొన్నారని, ఇది నిరుద్యోగ సమస్య తగ్గించడంలో సహాయపడుతుందని తెలిపారు. శాఖలో ప్రస్తుతం AE,JLM పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వీటిని ప్రభుత్వం త్వరలో నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయను న్నట్లు తెలిపారుసర్కిల్స్ మరియు డివిజన్లకు బడ్జెట్ కేటాయింపులో రెవెన్యూ కలెక్షన్లను ప్రమాణంగా తీసుకుంటామని తెలిపారు అలాగే 33 కేవీ మరియు 11 కేవీ ఫీడర్లలో ట్రిప్పింగ్స్ తగ్గించడంలో సమిష్టిగా పనిచేసిన ..నెల్లూరు టౌన్ టీంకు సీఎండీ అభినందనలు.. తెలిపినట్లు వివరించారు.

SAIDI SAIFI ర్యాంకింగ్‌లో నెల్లూరు టౌన్ డివిజన్ గణనీయమైన మెరుగుదల సాధించిందని, ఫిబ్రవరి నెలలో 144 ఫీడర్ల కింద కేవలం 49 నిమిషాల విద్యుత్ అంతరాయం మాత్రమే నమోదవడం మంచి ఫలితమని పేర్కొన్నారు.కెపాసిటర్ బ్యాంకులను అవసరమైన ప్రాంతాల్లో మాత్రమే వినియోగించాలనీ, దీనిపై సమీక్షి ంచి చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే విద్యుత్ ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి నెల మూడవ బుధవారం ఆక్సిడెంట్స్ పై ప్రత్యేక రివ్యూ సమావేశం నిర్వహించబడుతుందని తెలిపారు. SE, EE,DEE,AE ,JLM వరకు సంబంధిత అధికారులు తప్పనిసరిగా ఈ సమావేశంలో పాల్గొనాలని, ప్రతి సెక్షన్ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారుఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ శ్రీధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ అశోక్, సునీల్, అసిస్టెంట్ ఇంజనీర్స్ మునిశేఖర్, సుధాకర్, విజయ్, లక్ష్మీనారాయణ, నశ్రుల్లా, రాంప్రసాద్, గోపాల కృష్ణ, సురేష్, విజయ్ కుమార్, లక్ష్మీ భాయ్, ప్రణీత, ఆచారి పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్స్ సేవలు అభినందనీయం



**నెల్లూరు, మార్చి 13, ప్రభాతవార్త-వైద్యం :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి వి.సుజాత. నెల్లూరులోని డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఇంటర్నే షనల్ ల్యాబ్ టెక్నీషియన్స్ డే సందర్భంగా ఏపీ హంస ఆధ్వ ర్యంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత చే అర్బన్ హెల్త్ సెంటర్ ల్యాబ్ టెక్నీషియన్ లను అందర్నీ ఘ నంగా సత్కరించారు. ప్రజల ఆరోగ్యం కోసం వ్యాధి నిర్ధారిం చేందుకు, వ్యాధి తీవ్రతను గుర్తించేందుకు ల్యాబ్ టెక్నీషియన్స్ వైద్య రంగంలో చేస్తున్న సేవలు అభి నందనీయమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత కొనియాడారు. వైద్య మరియు ఆరోగ్యశాఖలో ఆరోగ్య రంగంలో కనిపించని హీరోలుగా ల్యాబ్ టెక్నీషియన్లు సమాజా ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఎంతో గొప్పగా సేవలు అందిస్తూ వస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లు పదోన్నతి లేకుం డానే రిటైర్డ్ అయిపోతున్నారని, వీరి న్యాయమైన డిమాండ్ల సాధించుకునేందుకు కూడా ఎలాంటి ధర్నాలు నిరస నలు విన్నపాలు తెలియజేసిన పరిస్థితి లేదని వీరికి పదోన్నతులు వచ్చే విధంగా కొత్త పోస్టులు శాంక్షన్ చేయించి పదోన్నతులు కల్పించాలని ఏపీ హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ లేబరేటరీలకు వెళ్లకుండా ఎక్కువ సంఖ్యలో నాణ్యమైన విధంగా ల్యాబ్ టెస్టులు నిర్వ హిస్తున్న అర్బన్ హెల్త్ సెంటర్స్ జిల్లా అధ్యక్షులు సాయి తేజ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీ హంస గౌరవ సలహాదారులు అరవ పరిమళ, జిల్లా ఉపాధ్యక్షులు మురళి కృష్ణ, నాగరాజు, జాయింట్ సెక్రెటరీ ఉమా, సిటీ సెక్రెటరీ మంజరి, సిటీ వైస్ ప్రెసిడెంట్ తాలూకా ప్రెసిడెంట్, ఎస్ ఉమ, కావలి తా లూకా ప్రెసిడెంట్ ఆర్ సోమేశ్వరరావు తాలూకా సెక్రెటరీ లక్ష్మీ నరసయ్య వైస్ ప్రెసిడెంట్ కాశీ రత్నమ్మ రూరల్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీకాంతమ్మ, వైస్ ప్రెసిడెంట్ ఉదయ్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ నాయ కులు ఇంద్రమయి, అనూష, కవిత, సురేఖ హైమావతి ఉద్యోగ సంఘ నాయకులు హరి ప్రసాద్, రమా దేవి తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు : డాక్టర్ అర్జున్ రెడ్డి



**కోవూరు, మార్చి 13, ప్రభాతవార్త :** రంజాన్ మాసం క్రమశిక్షణ, సహనం,సేవా భావానికి నిదర్శనమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తనయులు డాక్టర్ అర్జున్ రెడ్డి పేర్కొన్నారు. కోవూరు నియోజకవర్గంలోని కోవూరు పట్టణాలలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ అర్జున్‌రెడ్డికి స్థానిక మైనారిటీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస దీక్షను విరమించారు. మసీదులో సేవ చేసే మోజన్,విపిఆర్ ఫౌండేషన్ తరపున రంజాన్ తోఫా కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అర్జున్ రెడ్డి మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసంలో అందరం కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఉపవాసాల ద్వారా ఆకలి విలువను తెలుసుకుంటూ తోటి వారికి సహాయం చేయాలనే గొప్ప సందేశాన్ని ఈ పండుగ మనకు అందిస్తుందని చెప్పారు. కులమతాలకు అతీతంగా అందరూ ఒకే చోట చేరడం మత సామరస్యం సోదరభావానికి నిదర్శనమని ఆయన కొనియాడారు. మైనారిటీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముస్లిం మైనారిటీల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని ఆయన ఈ సందర్భంగా వివరించారు. 202526 ఆర్థిక సంవత్సరానికి గాను మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం భారీగా 5 వేల 434 కోట్ల రూపాయలు కేటాయించిందని తెలిపారు. మసీదుల్లో సేవలు అందిస్తున్న ఇమామ్‌లకు నెలకు 10 వేల రూపాయలు, మోజన్‌లకు 5 వేల రూపాయల చొప్పున గౌరవ వేతనాలను అందిస్తున్నట్లు డాక్టర్ అర్జున్‌రెడ్డి పేర్కొన్నారు. ముస్లిం యువత సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 173 కోట్ల 57 లక్షల రూపాయలు కేటాయించారని దీని ద్వారా అనేక కుటుంబాలకు మేలు జరుగు తుందని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమాలలో ముస్లిం మత పెద్దలు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయ కులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో PM-ABHIM యోజన కింద రూ.1118 కోట్లు మంజూరు

### లోక్ సభ లో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం



**నెల్లూరు, మార్చి 13, ప్రభాతవార్త-వైద్యం** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి PM-ABHIM(ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్) కింద కలిగిన లబ్ధి తెలియజేయాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శుక్రవారం లోక్ సభలో వివరాలు ఆరా తీశారు. ఆంధ్రప్రదేశ్ అంతటా, ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో ఉన్న గ్రామీణ ఆరోగ్య, వెల్నెస్ కేంద్రాల వివరాలు, ప్రజారోగ్య యూనిట్ల జాబితా, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ఆసుపత్రులు, క్రిటికల్ కేర్ హాస్పిటల్ బ్లాక్‌ల జాబితా వివరాలు కోరారు. ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ పోర్టల్ వ్యవస్థ విస్తరణకు సంబంధించి రాష్ట్రంలోని అన్ని వైద్య సంస్థలు దీని పరిధిలోకి వస్తాయా ఆరా తీశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర ఆరోగ్యం కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ సమాధానం ఇచ్చారు. ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (పిఎంఅభీమ్) అనేది కేంద్ర ప్రా యోజిత పథకం (సిఎస్ఎస్) అని, 202122 నుండి 202526 వరకు రూ. 64,180 కోట్లు కేటాయిం పులు అయ్యాయన్నారు. ఆరోగ్య సేవల పం పిణీ, ఆరోగ్య పరిశోధనతో సహా ప్రజారోగ్య చర్యలను బలోపేతం చేయడానికి ఈ పథకం కొత్త తరం సం స్కరణలను అందిస్తుందన్నారు. PM-ABHIM యొక్క CSS భాగం కింద, రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదన ప్రకారం, 696 భవనాలు లేని సబ్ హెల్త్ సెంటర్‌ఆయుష్మాన్ ఆరోగ్యమందిరాలు (SHC-AAMలు), 45 అర్బన్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు (U-AAMలు)/ఆరోగ్య వెల్నెస్ సెంటర్లు (HWCలు), 26 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లాబొరేటరీలు (IPHLలు) 24 క్రిటికల్ కేర్ బ్లాక్‌లు (CCBలు) నిర్మాణం/పునరుద్ధరణ కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఐదు సంవత్సరాల కాలానికి (202122 నుండి 2025 26 వరకు) రూ. 1118.80 కోట్లు మొత్తానికి పరిపాలనా అనుమతులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. 15వ ఆర్థిక సంఘం ఆరోగ్య నిధుల కింద, ఆంధ్రప్రదేశ్ అంతటా మొత్తం 436 బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు (BPHUలు) ప్రతిపాదించగా, వీటిలో 22 నెల్లూరు జిల్లాకు మంజూరు అయ్యాయన్నారు. రాష్ట్రంలోని అన్ని వైద్య సంస్థలు ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్‌ఫామ్ (IHIP) పరిధిలోకి వస్తాయి, ఇందులో 19 బోధనా ఆసుపత్రులు, 11 జిల్లా ఆసుపత్రులు, 54 ఏరియా ఆసుపత్రులు, 171 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, 1162 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 558 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 14,999 గ్రామీణ,పట్టణ ఆరోగ్య మరియు వెల్నెస్ కేంద్రాలు 1,778 ప్రైవేట్ సంస్థలు ఉన్నాయని వివరించారు.

## ఎంపీడీవో కార్యాలయంలో రికార్డులు తనిఖీ జడ్పీ సీఈవో శ్రీధర్ రెడ్డి



**కొడవలూరు, మార్చి13 ప్రభాతవార్త:**మండల పరిషత్ కార్యాలయంలో రికార్డులను జిల్లా పరిషత్ సీఈఒ శ్రీధర్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు చేశారు.ఇంటి పన్నుల వసూళ్లను వేగవంతం చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. కార్యాలయంలో రికార్డుల నిర్వహణపై పలు సూచనలతో పాటు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో మాట్లాడుతూ స్వచ్ఛ రథం మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో తిరిగి ప్రజల నుంచి ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థ పదా ర్థాలను సేకరించే విధంగా మండల అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో వెంకటసుబ్బారావు, మండల స్వర్ణ గ్రామీణ అధికారి శ్యాంసుందర్, పరిపాలన అధికారి రాంప్రసాద్, ఇతర అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అసాధ్యమైన స్థితి నుండి పసిబిడ్డ ప్రాణాన్ని కాపాడిన కిమ్స్ మల్టీస్పెషాలిటీ బృందం




**నెల్లూరు, మార్చి 13, ప్రభాతవార్త -వైద్యం** తల్లికి గతంలో నాలుగు సార్లు గర్భస్రావం, ఒక ఎల్‌ఎస్‌సీఎస్ జరిగిన చరిత్ర ఉంది. ఆరవ సారి గర్భం దాల్చిన తర్వాత,34వారాల సమయంలో ప్లాసెంటా పేర్ క్రిటా అనే ప్రమాదకరమైన రక్తస్రావం కారణంగా ఆమె ఈనెల 2న డాక్టర్ మోహన సాయిరూప సీనియర్ గైనకాలజిస్ట్ కింద అడ్మిట్ అయ్యారు. ఆమెకు అత్యవసరంగా సిజేరియన్ చేయాల్సి వచ్చింది.ఆపేషన్ సమయంలో తల్లి ప్రాణాలకు ముప్పుపొంచి ఉన్నప్పటికి, ఆమెకుసు రక్షితంగా మా సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ మోహన సాయి రూప సీనియర్ యూరాలజిస్ట్ డాక్టర్ సీహెచ్ సురేష్‌కుమార్‌రెడ్డి, హెచ్‌ఓడి, చీఫ్ అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ శేషయ్య పర్యవేక్షణలో 1.9 కిలోల బరువున్న బాబు ఈ నెల 3న సురక్షి తంగా జన్మించాడు. బాబు పుట్టిన కొద్దిసేపటికే శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడటం,నోటి నుండి నురుగురావడం గమనించిన నియోనాటాలజీ బృందం, వెంటనే పరీక్షలు నిర్వహించింది. బాబుకు టీఈఎఫ్ అనే అరుదైన సమస్య ఉన్నట్లు గుర్తించారు. అంటే, బాబుకు ఆహార నాళం సరిగ్గా ఏర్పడలేదు. అదిశ్వాసనాళంతో కలిసిపోయింది. ఇలాంటి స్థితిలో బాబు పాలు తాగడం అసాధ్యం, అది ప్రాణాపాయానికి దారి తీస్తుంది. ఈ సంక్లిష్టమైన కేసును పరిష్కరించడానికి కిమ్స్ ఆసుపత్రిలోని వివిధ విభాగాల నిపుణులు సమన్వయంతో పని చేశారు.డాక్టర్ నవీన్ నియోనటాలజిస్ట్, డాక్టర్ భార్గవ్ నియోనటాలజిస్ట్, డాక్టర్ మురార్జి పిడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్, డాక్టర్ హిమబిందు పీడియాట్రిషన్, 24/7 పర్యవేక్షణలో బాబును నిలకడగా ఉంచారు. పిడియాట్రిక్ సర్జన్ బాబు పుట్టిన 20 గంటల్లోనే అంత్యంత క్లిష్టమైన సర్జరీని విజయవంతంగా పూర్తిచేశారు. నియోనాటల్ అనస్థీషియా తక్కువ బరువున్నముందస్తు శివువుకు సురక్షితంగా అనస్థీషియా అందించారు. సర్జరీ తర్వాత బాబు ఊపిరితిత్తుల్లో గాలి చేరి పరిస్థితి విషమించినప్పటికీ, డాక్టర్ నవీన్, బృందం దానిని సమర్ధవంతంగా ఎదుర్కొన్నారు. ఆపరేషన్ జరిగిన 48 గంటల్లోనే బబును వెంటిలేటర్ నుండి తొలగించి, సొంతంగా శ్వాస తీసుకునేలా చేశారు. సర్జరీ జరిగిన 5వ రోజున ఆహార నాళం పటిష్టంగా ఉందని నిర్ధారించుకున్నాక, పాలు పట్టడం ప్రారంభించారు. సాధారణంగా ఇలాంటి సర్జరీ జరిగిన శిశువులు కోలుకోవడానికి నెల రోజులు పడుతుంది. కానీ కిమ్స్‌లో అందించిన అత్యాధునిక చికిత్సవల్ల బాబు పుట్టిన 9వరోజుకే పూర్తి ఆరోగ్యంతో తల్లిపాలు తాగుతూ ఇంటికి వెళ్లడానికి సిద్దమయ్యాడు. ఇటువంటి అరుదైన, ఎంతో క్లిష్టమైనటువంటి చికిత్సలను కూడా మన కిమ్స్ హాస్పిటల్ నెల్లూరు నందు నియోనటాలజీ విభాగంలో మా యొక్క వైద్య బృందం డాక్టర్ నవీన్ నియోనటాలజిస్ట్, డాక్టర్ భార్గవ్ నియోనటాలజిస్ట్, డాక్టర్ మురార్జి పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్, డాక్టర్ హిమబిందు పీడియాట్రిషన్, డాక్టర్ మోహన సయిరూప సీనియర్ గైనకాలజిస్ట్ చే మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని ఈ అవకాశాన్ని అవసరమైన వారు వినియోగించుకోవచ్చనని మహా నగరాలకు వెళ్లవలసిన అవసరం లేకుండా మన నెల్లూరులోనే కిమ్స్ హాస్పిటల్‌లో క్లిష్టమైనటువంటి చికిత్సలకు కూడా వైద్యం లభిస్తుందని ఈ పత్రిక సమాచారం ద్వారా తెలియజేస్తున్నామన్నారు.ఇటువంటి క్లిష్టమైన చికిత్సను విజయవంతం చేసి బేబీని ఆరోగ్యంగా డిశార్జి చేస్తున్నందుకు మా యొక్క వైద్య బృందాన్ని, నర్సింగ్ సిబ్బందిని యాజమాన్యం ద్వారా అభినందిస్తున్నాము. యూనిట్ హెడ్ అండ్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ రోహిణి ప్రియ లక్ష్మీ, డాక్టర్ శ్రీధర్‌రెడ్డి,మెడికల్ కోఆర్డినేటర్ కిమ్స్ హాస్పిటల్ తరుపునఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అక్క వెళ్లి వస్తా.. పోయి రావే చెల్లి



**చిల్లకూరు, మార్చి 13, ప్రభాతవార్త** తూర్పు కనుపూరులో వెలసి ఉన్న ముత్యాలమ్మ, పోలేరమ్మ జాతర ముగింపు శుక్రవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. తెల్లవారు జామున గణాచారి ఉయ్యాల సేవ నిర్వహించారు. అనంతరం ఏడుకుండలలో వండిన అన్నాన్ని కుంభం పోసి గొర్రెపిల్లను బలిహారం నిర్వహించారు. అనంతరం పోలేరమ్మను నెత్తిన పెట్టుకుని ఓ వ్యక్తి వస్తుంటే గణాచారి ముందు నడకోకలపై నడుస్తూ పోతుండగా అమ్మవారి వెనుక వస్తుంటే మహిళలు వరపడుతుంటే వారిని దాటుకుంటు వచ్చారు. పోలేరమ్మ వెళ్లనింపు కార్యక్రమానికి భక్తులు గంగమిట్ట నుంచి నిమజ్జనం వరకు వేలాదిగా తరలివచ్చారు. ముందుగా తాటి చెట్టు నుంచి కల్లును దించి అప్పటికప్పుడే నైవేద్యం పెట్టారు. దీంతో భక్తులు పరవశించిపోయారు. గ్రామ పొలిమేరలో ఊరేగింపుగా వచ్చిన పోలేరమ్మ ముత్యాలమ్మ ఆలయం దక్షిణ ద్వారం గుండా ఆలయంలోకి ప్రవేశించి అక్కడ గణాచారి అక్క అయినటువంటి ముత్యాలమ్మ అమ్మవారిని చెల్లి అయినటువంటి పోలేరమ్మను ఎదురుగా తీసుకొనివచ్చి అక్కా వెళ్లి వస్తానన్న సన్నివేశాన్ని గణాచారి చెబుతుంటే భక్తులు పులకరించిపోయారు. అనంతరం ముత్యాలమ్మకి హారతిచ్చిన తరువాత మరుసటి ఏడాది రావేచెల్లి అని గణాచారి చెప్పడంతో ఆలయ ప్రాంగాణంలో జై పోలేరమ్మ తల్లి అని నినాదాలు చేసారు. అక్కడి నుండి పడమర ద్వారం గుండా నిమర్జనానికి బయలుదేరింది. అక్కడ ఆసాధులు అమ్మవారి జీవిత చరిత్రను పాటల రూపంలో చెబుతూ నిమర్జనానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో సిఐఫ్ఓ జె. శ్రీనివాసరావు, ఇన్స్ ఫెక్టర్ సుధీర్ బాబు, ఆలయ చైర్మన్ చిల్లకూరు దశరధరామిరెడ్డి, ఇఒలు కె. నవీన్ కుమార్, కవిత, కమిటీ సభ్యులు దువ్వూరు సునీత, ఒబ్బాయి ఉమామహేశ్వరి, అన్నం మునిశేఖర్, మేకల కమల, సారంగ రమేష్, పోకల లక్ష్మి, తూపిలి పద్మమ్మ, అలిమిలి సుబ్రహ్మణ్యం, వినుకొండ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్ఆర్ నిధుల సద్వినియోగంలో రోల్ మోడల్‌గా సోమిరెడ్డి

### - విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం






**తోటపల్లి గూడూరు, మార్చి 13, ప్రభాతవార్త:** సర్వే పల్లి నియోజకవర్గ అభివృద్ధిలో సీఎస్ఆర్ నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నా రని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని కేంద్ర మాజీ మంత్రి, టీటీడీ పాలకమండలి సభ్య రాలు పనబాక లక్ష్మి ప్రశంసించారు. మండలంలోని కోదూరు పంచాయతీ పరిధిలో ఉన్న చెన్నపల్లిపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పనబాక లక్ష్మి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొని విద్యార్థినులకు సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా పనబాక లక్ష్మి మాట్లాడుతూ చిన్నారులకు ఉగాది కానుకగా సోమిరెడ్డి సైకిళ్లు అందిస్తున్నట్లుగా భావిస్తున్నామని అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల సమస్యలపై పోరాటమే ఆయన ప్రథమని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నో ఇబ్బందులు ఎదురైనా పట్టుదలతో ముందుకు సాగి ప్రజల కోసం పనిచేశారని పేర్కొన్నారు. మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికై సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని చెప్పారు. సీఎస్ఆర్ నిధులను సమకూర్చి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. విద్యార్థినులు పాఠశాలలకు రావడానికి ప్రోత్సహించేలా సైకిళ్ల పంపిణీ చేయడం మంచి నిర్ణయమని అన్నారు. అలాగే మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యా రంగంలో మంత్రి నారా లోకేష్ తీసుకుంటున్న సంస్కరణలు అభివృద్ధికి దోహదపడతాయని చెప్పారు. మహిళా సాధికారత కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించడం, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం, తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించడం వంటి పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ. యువగళం పాదయాత్రలో నడిచిన 3,132 కిలో మీటర్లకు గుర్తుగా విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఎస్ఈఐఎల్ సంస్థ సహకారంతో ఇప్పటివరకు 8,9వ తరగతులు చదువుతున్న 1,841 మంది విద్యార్థినులకు సైకిళ్లు అందజేసినట్లు చెప్పారు. అదేవిధంగా సీఎస్ఆర్ నిధులతో సోలార్ లైట్లు, వాటర్ ప్లాంట్లు, ఆస్పత్రుల్లో వసతులు, దివ్యాంగులకు ట్రైసైకిళ్లు అందించడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధికి పరిశ్రమల సంస్థలు సహకరిస్తున్నాయని, భవిష్యత్తులో మరిన్ని ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.